ఆరోగ్య సురక్ష విధివిధానాలు వెల్లడించాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

2

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 61 | విజయవాడ, ఆదివారం 1 అక్టోబర్ 2023 | 6 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 1 October 2023 | Rs

6

స్క్వాష్‌లో పసిడి

- 37 పతకాలతో 4వ స్థానంలోనే భారత్

విశాఖలో విజిల్స్ వేసి నిరసన తెలుపుతున్న తెలుగు మహిళలు

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా

మోగిన మోత

- లోకేష్‌కు సిఐడి నోటీసులు
- 4న విచారణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో / న్యూఢిల్లీ

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ టిడిపి నేతలు, కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా శనివారం శబ్దాలు చేసి తమ నిరసన తెలియజేశారు. పార్టీ పిలుపునిచ్చిన మోత మోగిద్దాం కార్యక్రమంలో భాగంగా రాత్రి 7 నుంచి 7.05 గంటల వరకు డ్రమ్స్, విజిల్స్, గంటలు, ప్లేట్లు, బూరలు వంటి వాటితో నిరసన వ్యక్తం చేశారు. టిడిపి కేంద్ర కార్యాలయం మంగళగిరిలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు, పొలిట్‌బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య, మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనంద్‌బాబు, గంటా శ్రీనివాసరావు, పీతల సుజాత తదితరులు నిరసనలో పాల్గొన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఢిల్లీలోని టిడిపి ఎంపి గల్లా జయదేవ్ కార్యాలయం వద్ద గంట కొట్టి నిరసనలో పాల్గొన్నారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి హైదరాబాద్‌లో తన నివాసంలో డ్రమ్స్ వాయించారు. లోకేష్ భార్య బ్రాహ్మణి రాజమండ్రిలో విజిల్ ఊదడంతో పాటు డ్రమ్స్ కూడా వాయించారు. మరో వైపు అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు ఎపిసిఐడి నోటీసులు అందజేసింది. ఢిల్లీలోని టిడిపి ఎంపి గల్లా జయదేవ్ కార్యాలయంలో లోకేష్‌ను కలిసి 41ఎ కింద సిఐడి అధికారులు నోటీసు అందజేశారు. అక్టోబరు 4న గుంటూరు జిల్లా తాడేపల్లిలో ఉన్న సిఐడి కార్యాలయానికి ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. నోటీసులు అందుకున్నట్లు లోకేష్ అధికారుల వద్ద సంతకం చేశారు. ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో లోకేష్‌ను ఎ14గా సిఐడి పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు వాట్సాప్

మిగతా 2లో

2న నారా భువనేశ్వరి నిరాహారదీక్ష

- త్వరలో జనసేనతో జాయింట్ యాక్షన్ కమిటీ : అచ్చెన్నాయుడు

2

కోరలు చాచిన కరువు

- 25 లక్షల ఎకరాలు బీడు
- 300 మండలాల్లో సమస్య
- సెప్టెంబర్‌తో ముగిసిన ఖరీఫ్
- స్పందన లేని సర్కారు
- అక్కడక్కడ సబ్సిడీ సీడ్‌తో సరి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

ఖరీఫ్ రైతును కరువు తీవ్రంగా దెబ్బతీసింది. సీజన్ సెప్టెంబర్‌తో ముగియగా ప్రభుత్వ గణాంకాల ప్రకారమే సాధారణ సాగు విస్తీర్ణంలో 25 లక్షల ఎకరాలు సాగు లేక బీడు పడ్డాయి. అవి ఇవి అనే తేడా లేకుండా అన్ని పంటలూ గణనీయంగా తగ్గాయి. వర్షాభావంతో మెట్ట పంటలకు ప్రమాదం ముంచుకొచ్చింది. వేరుశనగ సాగు మునుపెన్నడూ లేని స్థాయికి క్షీణించింది. తృణ, పప్పు ధాన్యాలదీ అదే పరిస్థితి. వాణిజ్యపంట పత్తి ఇంతగా తగ్గడం ఇటీవలి కాలంలో ఇప్పుడే. డెల్టా కాల్వలకు ముందస్తుగా సాగునీరు విడుదల చేసినా, చెరువుల్లో కాస్తంత నీరు ఉన్నా, భూగర్భ జలాలు కొంత వరకు ఆశాజనకంగా ఉన్నా, ఉచిత విద్యుత్ ఇచ్చినా వరి సాగు సైతం తగ్గింది. ఈ ఏడాది రుతుపవనాలు అంతగా ఆశాజనకంగా ఉండవని, పైగా ఎల్నినో ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించినప్పటికీ వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే విషయంలో ప్రభుత్వం నిర్లిప్తత ప్రదర్శించింది. జులై, ఆగస్టులలో కూడా తేరుకోలేదు. ఎప్పటికో రాయలసీమ, ఇతర కొన్ని మెట్ట ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుకు సబ్సిడీపై విత్తనాలివ్వాలని నిర్ణయించినా వాటి సేకరణ, పంపిణీ అస్తవ్యస్తంగా ఉంది. రైతులు ఆసక్తి చూపట్లేదన్న పేరిట నిలిపేశారు. సెప్టెంబర్ ముగిసినా కరువు మండలాల గుర్తింపు, అత్యవసర ప్రణాళికలు, వ్యవసాయ రుణాల వాయిదా, కొత్త రుణాల వంటి సహాయక చర్యలపై సర్కారులో స్పందన లేదు. మొన్న నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో కరువుపై కనీస మాత్రం చర్చ చేయలేదు.

30 శాతం ఖాళీ

సీజన్ ఆరంభం నుంచీ వర్షాభావం వెంటాడింది. అదనుకు వానల్లేక సేద్యం ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్నట్లు సాగింది. పంటల సాగుకు, వేసిన పంటల ఎదుగుదలకు కీలకమైన ఆగస్టులో చినుకు కరువైంది. వర్షానికి వర్షానికి మధ్య అంతరాయాలు (డ్రైస్పెల్స్) సేద్యాన్ని కుదేలు చేశాయి. సెప్టెంబర్‌లో అడపాదడపా కొన్ని చోట్ల వానలు పడ్డప్పటికీ అదను తప్పడంతో సాగుకు అంతగా ఉపయోగపడలేదు. ఎండుతున్న పంటలకు కాస్తంత ఊపిరి పోశాయంతే. ఇప్పటికి 86 లక్షల ఎకరాల్లో పంటలు సాగు కావాల్సి ఉండగా 60.22 లక్షల ఎకరాల్లో వేశారు. దాదాపు ఒక వంతు వ్యవసాయ భూమి (30 శాతం) పంటల్లేక ఖాళీ పడింది. కాగా నిరుడు ఈపాటికి 76.42 లక్షల ఎకరాల్లో పంటలు వేశారు. గతేడాది కంటే ప్రస్తుతం 16 లక్షల ఎకరాల్లో సాగు తగ్గింది. నార్మల్‌లో ఆహారధాన్యాలు 11 లక్షల ఎకరాలు తగ్గాయి. వరి 7 లక్షల ఎకరాల్లో తగ్గింది. వేరుశనగ 8.75 లక్షల ఎకరాల్లో, పప్పుధాన్యాలు 3.25 లక్షల ఎకరాల్లో, పత్తి 5.50 లక్షల ఎకరాల్లో తగ్గింది.

ఎండుతున్న పంటలు

ఎపిలో 679 మండలాలుండగా దాదాపు 300 మండలాల్లో కరువు ఉందని తెలుస్తోంది. సీజన్ ముగిసే సమయానికి సగటున రాష్ట్రంలో సాధారణ పరిస్థితి ఉంది. జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 నాటికి సాధారణ వర్షపాతం 555.5 మిల్లీమీటర్లు కాగా 468.7 మిమీ కురిసింది. మైనస్ 15.6 శాతం. అన్నమయ్య, అనంతపురం, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో తక్కువ వర్షం కురిసింది. 278 మండలాల్లో తక్కువ వర్షం నమోదైంది. చివరిలో అడపాదడపా కురిసిన వానలకు కరువు తగ్గినట్లు కనిపిస్తున్నా పంటల విషయంలో సమస్య ఎక్కువగా ఉంది. పంటలు సాగు కాకపోవడం ఒక ఎత్తు కాగా వేసిన పంటలు చేతికి రాని విధంగా ఎండిపోవడం మరో ఎత్తు. జులైలో 164 మండలాల్లో, ఆగస్టులో 406 మండలాల్లో తీవ్ర డ్రైస్పెల్ తిష్ట వేసింది. వేసిన పంటలు ఎండిపోయాయి. చాలా చోట్ల వేరుశనగ, మిరప వంటి వాటిని రైతులు దున్నేశారు. ఐదు జిల్లాల్లో 50 శాతానికిలోపు సాగు నమోదైంది. అన్నమయ్య 34 శాతం, సత్యసాయి, చిత్తూరు 39 శాతం వంతున, పల్నాడు 41 శాతం, ప్రకాశంలో 42 శాతం సేద్యం జరిగింది. వర్షాభావం, కరెంట్ కోతలతో వేసిన పంటలు ఎండుతున్నాయి.

ఖరీఫ్ సాగు (లక్షల ఎకరాలు)

పంట	సీజన్ నార్మల్	సాగైంది
వరి	38,80	31.65
తృణధాన్యాలు	4.70	4.17
పప్పుధాన్యాలు	7.87	4.62
ఆహారధాన్యాలు	51.40	40.45
వేరుశనగ	16.10	7.35
నూనెగింజలు	17.40	8.80
పత్తి	15.45	9.95
మొత్తం	**85.97**	**60.22**

విద్యార్థులపై ఉక్కుపాదం

2

- ఎస్ఎఫ్ఐ చలో విజయవాడ ఉద్రిక్తం
- పలువురి అరెస్టు
- సిపిఎం ఖండన

విద్యార్థినిని ఈడ్చివేస్తున్న పోలీసులు

విద్యార్థులను ఎత్తి పడేస్తున్న పోలీసులు

ధర్నాచౌక్‌కు ర్యాలీగా వెళ్తుతున్న విద్యార్థులు

మానవతామూర్తి అంతిమయాత్ర

స్వామినాథన్‌కు కన్నీటి వీడ్కోలు

అధికార లాంఛనాలతో చెన్నైలో అంత్యక్రియలు..

హాజరైన పలువురు ప్రముఖులు

చెన్నై : హరిత విప్లవ పితామహుడు, ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ (98)కు వేలాది మంది అభిమానుల మధ్య శనివారం చెన్నైలోని బీసెంట్ నగర్ శ్మశాన వాటికలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. గ్రేటర్ చెన్నై సిటీ పోలీసుల ఆర్మ్‌డ్ రిజర్వ్ యూనిట్‌కు చెందిన పోలీసు బృందం కొద్దిసేపు మౌనం పాటించి, గౌరవ సూచకంగా తుపాకీ వందనం చేసింది. అనంతరం ఆయన కుటుంబ సభ్యులు, ఇతర ప్రముఖుల సమక్షంలో దహన సంస్కారాలు నిర్వహించారు. చెన్నైలోని తేనాంపేటలోని ఆయన నివాసాన్ని పలువురు ప్రముఖులు, అభిమానులు సందర్శించి, ఆ మహనీయునికి నివాళులర్పించారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, గవర్నర్ ఆర్‌ఎన్ రవి, ప్రతిపక్ష నేత పళనిస్వామి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, కేరళ విద్యుత్ శాఖ మంత్రి కె. కృష్ణన్‌కుట్టి, సిపిఐ(ఎం) తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి జి. బాలకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు

- బీరేన్ ప్రభుత్వం విఫలమైంది
- నడ్డాకు మణిపూర్ బిజెపి నేతల లేఖ

ఇంఫాల్ : మణిపూర్‌లో అల్లర్లను ఆపడంలో బీరేన్‌సింగ్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి రాష్ట్ర శాఖ తీవ్రంగా విమర్శించింది. ముఖ్యమంత్రి వ్యవహార తీరుపై పార్టీ రాష్ట్ర నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తూ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాకు లేఖ రాశారు. పరిస్థితిని అదుపు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం పట్ల ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని, నిరసనలు వెల్లువెత్తుతున్నాయని, రోజురోజుకీ పరిస్థితి దిగజారుతోందని వారు ఆ లేఖలో వివరించారు. ప్రధానిని కలిసి ఇక్కడి పరిస్థితి నివేదించేందుకు తమకు అవకాశమివ్వాలని కోరారు. . నిర్వాసితులకు తక్షణమే పునరావాసం కల్పించాలని, జాతీయ రహదారిపై దిగ్బంధనాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ లేఖపై బిజెపి మణిపూర్ అధ్యక్షురాలు శారదా దేవితో పాటు ఎనిమిది మంది రాష్ట్ర కార్యదర్శులు సంతకాలు చేశారు. బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని వారు ఆ లేఖలో పేర్కొన్నారు. మణిపూర్‌లో బీరేన్‌సింగ్ ప్రభుత్వం మైతీలను మైనార్టీ కుకీలపైకి ఎగదోస్తూ మత ఘర్షణలను ప్రేరేపించిందని, కాబట్టి ముఖ్యమంత్రిని తక్షణమే ఆ పదవి నుంచి తొలగించాలని వామపక్షాలు, ఇతర ప్రతిపక్షాలు చేసిన డిమాండ్‌ను బిజెపి అధినాయకత్వం మొండిగా తిరస్కరించింది. ఇప్పుడు మణిపూర్ బిజెపి నేతలే ఆయనను తప్పించాలని కోరుతున్నారు. ఈ లేఖపై మోడీ కానీ, అమిత్‌షా కానీ నోరు మెదపడం లేదు.

ఎల్‌ఒసి వద్ద ఇద్దరి కాల్చివేత

శ్రీనగర్ : పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతం నుంచి జమ్ముకాశ్మీర్‌లో ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు మిలిటెంట్లను ఇండియన్ ఆర్మీ కాల్చివేసింది. ఉత్తర కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలోని మచిల్ సెక్టార్ ప్రాంతంలో ఎల్‌ఒసి వెంబడి కుప్వారా పోలీసులు, ఆర్మీ సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఆపరేషన్ ఇంకా కొనసాగుతుందని పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలిలో రెండు ఎకె రైఫిళ్లు, నాలుగు మ్యాగజైన్లు, 90 రౌండ్లు, ఒక పిస్టల్, ఒక పరసు, పాకిస్థాన్ కరెన్సీ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మరోవైపు.. శనివారం తెల్లవారుజామున పుల్వామా జిల్లా గుల్షన్‌పోరా త్రాల్‌లోని గుజార్ బస్తీ ప్రాంతంలో రెండు ఉగ్రవాద స్థావరాలను భద్రతా బలగాలు ఛేదించాయి. జమ్ముకాశ్మీర్ పోలీసులు, ఆర్మీ నాగ్‌బాల్ ఫారెస్ట్, గుల్షన్ పోరాత్రాల్ లోని అటవీ ప్రాంతంలో నిర్దిష్ట సమాచారంతో సోదాలు చేయగా, ఉగ్రవాదుల స్థావరాలు బయటపడ్డాయని పోలీసులు తెలిపారు.

భూ గురుత్వాకర్షణను దాటి...

విజయవంతంగా ముందుకు సాగుతున్న ఆదిత్య



బెంగళూరు : భూమి గురుత్వాకర్షణ శక్తిని దాటి ఆదిత్య-ఎల్ 1 విజయవంతంగా ముందుకు సాగుతోందని ఇప్పటికి 9.2 లక్షల కిలోమీటర్లకు పైగా దూరాన్ని ప్రయాణించిందని ఇస్రో శనివారం తెలిపింది. సూర్యుడు-భూమి లాగ్రాంజ్ పాయింట్ 1 (ఎల్ 1) దిశగా ప్రస్తుతం ఆదిత్య పయనిస్తోందని ఇస్రో ఎక్స్‌లో పేర్కొంది. భూమి గురుత్వాకర్షణ శక్తికి వెలుపలకు ఇస్రో అంతరిక్ష నౌకను పంపడం ఇది రెండవసారి. మొదటిసారి అంగారక గ్రహంపైకి పంపింది. ఆదిత్య-ఎల్ 1 డేటాను సేకరిస్తోందని, దీనితో భూమి చుట్టూ గల కణాల ప్రవర్తనను, వాటి వ్యవహార శైలిని శాస్త్రవేత్తలు విశ్లేషించడానికి వీలుంటుందని ఇస్రో గతంలో పేర్కొంది. ఎల్ 1 చుట్టూ సేకరించే డేటాతో సౌర పవనాల మూలం, వాటి వేగం, రోదసీ వాతావరణ పరిస్థితులు వంటి అంశాలను పరిశీలించడానికి వెసులుబాటు వుంటుందని ఇస్రో పేర్కొంది. సెప్టెంబరు 2న ఆదిత్యను ఇస్రో ప్రయోగించింది. లాగ్రాంజ్ పాయింట్ 1 చుట్టూ గల హాలో ఆర్బిట్‌లో ఆదిత్య ఎల్ 1ను ప్రవేశపెడుతుంది. ఇది భూమి నుండి సూర్యుని దిశగా 15లక్షల కిలోమీటర్ల దూరంలో వుంటుంది. ఇది సూర్యుని చుట్టూ తిరుగుతూ నిరంతరంగా సూర్యుడిని చూడగలుగుతూ వుంటుంది.

తమిళనాడులో ఘోర ప్రమాదం

- 8 మంది మృతి

చెన్నై: తమిళనాడులో ఘోర ప్రమాదం జరిగింది. కూనూర్‌లోని మరపాలెం సమీపంలో పర్యాటక బస్సు లోయలో పడిపోవడంతో ఎనిమిది మంది అక్కడికక్కడే మృతిచెందారు. 35 మందికి గాయాలయ్యాయి. అందులో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. మరోవైపు బస్సులో చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బస్సు ఊటీ నుంచి మెట్టుపాళయం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సులో మొత్తం 55 మంది ప్రయాణికులు ఉన్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కూనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి కోయంబత్తూరు జోన్ డిఐజి శరవణ సుందర్ మాట్లాడుతూ.. ఈ ప్రమాదంలో దాదాపు ఎనిమిది మంది మృతి చెందగా, మరికొందరు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు.

తహశీల్దార్ ఇంట్లో ఎసిబి దాడులు

- 2 కోట్ల నగదు, బంగారం, ఆస్తుల గుర్తింపు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం నల్లగొండ జిల్లా మర్రిగూడ తహశీల్దార్ మహేందర్‌రెడ్డి ఇంట్లో ఎసిబి అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.2 కోట్ల నగదు, కిలోలకొద్దీ బంగారం బయటపడిందని సమాచారం. ఎసిబి అధికారుల కథనం ప్రకారం... గతంలో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో తహశీల్దార్‌గా విధులు నిర్వర్తించిన మహేందర్‌రెడ్డిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి.

ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయనే కచ్చితమైన సమాచారంతో ఎసిబి బృందాలు రంగంలోకి దిగాయి. మహేందర్‌రెడ్డి నెల కిందటే బదిలీపై మర్రిగూడ తహశీల్దార్‌గా వచ్చారు. ఆయనకు సంబంధించిన 15 చోట్ల ఎసిబి బృందాలు సోదాలు నిర్వహించాయి. ఇందులో ఒక బృందం మర్రిగూడ తహశీల్దార్ కార్యాలయంలో సోదాలు చేసింది. కార్యాలయ సిబ్బందిని గంటల తరబడి ఎసిబి అధికారులు విచారించారు. బినామీ పేర్ల మీద, బంధువుల పేర్ల ఉన్న ఆస్తుల వివరాలు సేకరిస్తున్నారు. హైదరాబాద్‌లోని వనస్థలిపురం హస్తినాపురంలోగల శిరిడీసాయి నగర్‌లో ఉన్న ఆయన నివాసంలోనూ ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. బంగారు ఆభరణాలను, పెట్టెల్లో దాచిన నగదును స్వాధీనం చేసుకున్నారు. స్థిర, చరాస్తులకు సంబంధించిన కీలక పత్రాలను గుర్తించారు.

గొప్ప మానవతావాది స్వామినాథన్

- సంస్మరణ సభలో వక్తలు
- ఆయన స్ఫూర్తితో వ్యవసాయ రంగ పరిరక్షణకు పోరాటాలు
- ఢిల్లీలోని జాతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రానికి ఆయన పేరు పెట్టాలి

సభలో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ కౌలురైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్ (గుంటూరు జిల్లా)

దేశ ప్రజలకు ఆహార కొరత తీర్చిన గొప్ప మానవతావాది డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ అని పలువురు వక్తలు కొనియాడారు. ఆయన స్ఫూర్తితో వ్యవసాయ రంగ పరిరక్షణకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలోని జాతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రానికి స్వామినాథన్ పేరు పెట్టాలని, ఆయనకు భారతరత్న ఇవ్వాలని కోరారు. హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సంస్మరణ సభ గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కెబి భవన్ (రైతు సంఘం రాష్ట్ర కార్యాలయం)లో శనివారం నిర్వహించారు. సభకు రైతుసంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు అధ్యక్షత వహించారు. తొలుత స్వామినాథన్ చిత్రపటానికి నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయ శాఖ మాజీ మంత్రి, సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీరాలని, రైతులు ఆత్మగౌరవంతో బతకాలని కోరుకున్న మహోన్నత వ్యక్తి స్వామినాథన్ అని, అందుకే పంటకు కనీస మద్దతు ధర కోసం కేంద్ర ప్రభుత్వానికి సూచించారని వివరించారు. వ్యవసాయం, ఇరిగేషన్, డ్రెయినేజీ రంగాలకు నిధులివ్వాలని ఆయన చేసిన సూచనలను ప్రభుత్వాలు విస్మరించాయన్నారు. పంట నష్టపోయిన రైతులకు రుణాలు, వడ్డీలు మాఫీ చేయాలని తన అధ్యయనాల ద్వారా చెప్పారని, పంట ఉత్పత్తి ఆధారంగా కాకుండా రైతులకు వచ్చిన ఆదాయం ఆధారంగా వ్యవసాయ అభివృద్ధిని కొలమానంగా తీసుకోవాలని అన్నారని తెలిపారు.

ఎపి కౌలురైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సామాన్య రైతుల పట్ల స్పృహ ఉన్న శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ అని, రైతుల సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేశారని, దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త అని కొనియాడారు. అయితే, నేడు వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, ఆహార నిల్వలు సమృద్ధిగా ఉన్నా పేదలకు పంచడానికి సిద్ధమవడం లేదని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అమ్మేందుకు పూనుకుందన్నారు.

ఈ నేపథ్యంలో స్వామినాథన్ స్ఫూర్తితో వ్యవసాయ రంగ పరిరక్షణ, రైతు సమస్యల పరిష్కారానికి సంయుక్త కిసాన్ మోర్చా పోరాడాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాలరావు మాట్లాడుతూ స్వావలంబన అంటే వ్యవసాయం అని నిర్వచనం చెప్పిన ఏకైక వ్యక్తి స్వామినాథన్ అని గుర్తు చేశారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వామినాథన్ మృతి దేశానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, ఉపాధ్యక్షులు వి.శివనాగరాణి, రైతుకూలీ సంఘం నాయకులు ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష విధివిధానాలు వెల్లడించాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆరోగ్య సురక్ష పేరుతో ప్రారంభించిన కొత్త పథకం విధివిధానాలు ప్రకటించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రమంతా డెంగీ, మలేరియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్లతో వణికిపోతున్న నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన ప్రాథమిక వైద్య కేంద్రాల్లో డాక్టర్లను నియమించాలని, మందులను సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేషెంట్లకు పరీక్షలు ఉచితంగా చేసి తక్షణ వైద్యం అందించాలని కోరారు. ఈ వ్యాధుల తీవ్రత అర్థం కావడానికి డేటాను బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో కనీసం అంబులెన్సులు అందుబాటులో లేక ప్రసవవేదనతో మరణించిన తల్లులు, బిడ్డలు ఉన్నారని, డోలీ కట్టుకుని బాలింతలను తరలించిన ఘటనలూ ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. ల్యాబ్‌లో ఆధునిక పరికరాలున్నా వాటిని నిర్వహించే సాంకేతిక నిపుణులు లేక అవి వృథాగా పడి ఉన్నాయని వివరించారు. ఆరోగ్యశ్రీ పేరుతో వెయ్యి రూపాయల పైన ఉచిత వైద్యం కార్పొరేట్ ఆస్పత్రికి వెళ్లినా వస్తుందని వాగ్దానం చేసి మూడేళ్లయినా ఇంతవరకు అమలుకు అతీగతి లేదని వివరించారు. పైగా పాత ఆరోగ్యశ్రీ అమలుకు నోచడం లేదని పేర్కొన్నారు. బిల్లులు రాక అనేక ఆస్పత్రులు దాన్ని వదులుకున్నాయని వివరించారు. అనేక ఆస్పత్రుల్లో వైద్యం చేయడానికి నిరాకరిస్తున్నారని, సకాలంలో నిధులు విడుదల చేసి ప్రభుత్వ వైద్యాన్ని పటిష్టం చేయకుండా, ఆరోగ్యశ్రీని సమగ్రంగా అమలు చేయకుండా, కొత్త పథకాన్ని ప్రకటించడం ప్రజలను పరిహాసానికి గురిచేయడమేనని వివరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో ప్రవేశపెడుతున్న ఫ్యామిలీ డాక్టర్ పథకం సేకరించే డేటాకు భద్రత ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని, వ్యక్తిగత ఆరోగ్య వివరాలను ల్యాబ్ టెస్టుల ద్వారా లభించే సమాచారం ప్రైవేటు ఫార్మసీ కంపెనీలకు కట్టబెడితే చాలా ప్రమాదమని పేర్కొన్నారు. వేల కోట్ల విలువ చేసే డేటాను ప్రభుత్వం నుండి అక్రమంగా వాడుకుని మందుల కంపెనీలు లక్షల కోట్లు ఆర్జించేందుకు తయారవుతున్నాయని, అందువల్ల ఈ డేటాను ప్రభుత్వ పరిశోధన సంస్థలకు మాత్రమే చెందేలా చట్టం చేయాలని కోరారు. వివిధ పథకాల పేరుతో ప్రజలు భ్రమ పెట్టే కన్నా ఆరోగ్యహక్కు చట్టాన్ని తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ప్రజలకు ఉచితంగా వైద్యం లభించేలా చట్టం చేస్తే అది సమాజానికి ఉపయోగపడుతుందని తెలిపారు. బ్రిటన్‌తో సహా అనేక యూరోపియన్ దేశాల్లో ఉన్న ఉచిత ఆరోగ్య సేవలు మాదిరి మన రాష్ట్రంలోనూ ప్రతి పౌరునికీ వైద్యసేవలు అందేలా చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

పాలనా వ్యవస్థలు రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేయాలి

- సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ ఉద్ఘాటన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సివిల్ సర్వీసులో ఉండే అధికారులు తప్పనిసరిగా రూల్‌బుక్‌ను పాటించాలని, రాజకీయ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి ఉల్లంఘనలకు పాల్పడితే తగిన ఫలితం అనుభవించాల్సి ఉంటుందని సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ సంస్థ సభ్యులు హెచ్చరించారు. దేశంలో అనేక రంగాల్లో అభివృద్ధి సాధించినా సమాజంలో అంతరాలు, వివక్ష తొలగిపోలేదని, సంపద సృష్టి జరిగినా పంపిణీలో అసమానతల వల్ల ఆర్థిక వ్యత్యాసాలు పెరిగిపోయాయని పేర్కొన్నారు. శనివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ భవానీ ప్రసాద్ మాట్లాడారు. తొలితరం ప్రజాప్రతినిధుల ఆదర్శాలతో ప్రజాస్వామ్య ప్రయాణం మొదలైందని తెలిపారు. పాలనా వ్యవస్థలు సక్రమంగా పనిచేయకపోవడం, అవినీతి, ఎన్నికల వ్యవస్థలో లోపాల వల్ల వారి ఆదర్శాలు, ఆకాంక్షలు నెరవడం లేదని అన్నారు. ప్రజాస్వామ్యంలో పాలనా వ్యవస్థలు రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ రమేష్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికలు జరగడం ముఖ్యమని తెలిపారు. వలస కార్మికులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఒక పద్ధతిని ఏర్పాటు చేయాలని చెప్పారు. తమ సంస్థ కార్యవర్గ సమావేశం అనంతరం భవిష్యత్ కార్యకలాపాలు, జిల్లాల్లో క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలను నిర్ణయిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్‌వి సుబ్రమణ్యం మాట్లాడుతూ.. అందరూ జవాబుదారీతనంలో పనిచేస్తేనే వ్యవస్థలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. సంస్థ సహాయ కార్యదర్శి వి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ.. అక్టోబరు ఒకటో తేదీన విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో జరిగే సదస్సులో భారత ఎన్నికల సంఘం మాజీ ప్రధాన అధికారి వివిఎస్ సంపత్ మాట్లాడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఫల్గుణకుమార్, మాజీ డిజిపి ఎంవి కృష్ణారావు, విజయవాడ పూర్వ మేయర్ జంధ్యాల శంకర్, విద్యావేత్త ఎంసి దాస్, సీనియర్ పాత్రికేయుడు సోమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై ఉక్కుపాదం

- వ్యాన్‌లో పడేసిన పోలీసులు
- ఉద్రిక్తంగా ఎస్ఎఫ్ఐ చలో విజయవాడ
- పలువురి అరెస్టు - సిపిఎం ఖండన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యార్థులపై రాష్ట్రప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. సమస్యలు పరిష్కరించాలని అడిగినందుకు పోలీసులతో దమనకాండకు దిగింది. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, హాస్టల్ మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ శనివారం చలో విజయవాడకు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు రాష్ట్రప్రభుత్వం పోలీసులతో ముందస్తు అరెస్టులకు పూనుకుంది. అరెస్టులను అధిగమించి వందలాది మంది విద్యార్థులు విజయవాడకు చేరుకున్నారు. బీసెంట్ రోడ్డు మీదుగా లెనిన్ సెంటర్, ధర్నాచౌక్ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అక్కడే బైఠాయించి శాంతియుతంగా నినాదాలు చేశారు. ధర్నా చౌక్ వద్ద ముందుగానే భారీగా మోహరించిన పోలీసులు అరెస్టు చేసేందుకు ప్రయత్నించడంతో విద్యార్థులు ప్రతిఘటించారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు బలవంతంగా వారిని ఈడ్చుకుంటూ వ్యాన్‌లో ఎత్తిపడేశారు. విద్యార్థినుల పట్ల మగ పోలీసులు అనుచితంగా ప్రవర్తించారు. ముందుగా ఎస్ఎఫ్ఐ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె ప్రసన్నకుమార్, ఎ అశోక్‌లను బలవంతంగా ఎత్తుకెళ్లి వ్యాన్‌లో పడేశారు. అనంతరం మిగిలిన వారిని కూడా ఇదే పద్ధతిలో అరెస్టు చేసి విజయవాడలోని వివిధ ప్రాంతాల పోలీస్ స్టేషన్లకు తరలించారు. అరెస్టయిన వారిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్, సహాయ కార్యదర్శులు కిరణ్, వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం సోమేశ్వరరావు, షేక్ జాహీదా, సౌమ్య, పెద్దిరాజు, రాము, రంగప్ప, రవి, సూరిబాబు, సమరం, సమీరా తదితరులు ఉన్నారు.

అమలుకు నోచుకొని హామీలు : ప్రసన్న, అశోక్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని, కేవలం మాటలకే

ఆందోళన చేస్తున్న విద్యార్థులు

పరిమితమవుతున్నాయని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె ప్రసన్న కుమార్, ఎ అశోక్ విమర్శించారు. అసెంబ్లీ జరిగిన ఐదు రోజుల్లో విద్యార్థుల సమస్యల ఊసెత్తలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకాలు అమలు చేస్తున్నామని ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటూ విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మ ఒడి వంటి వాటిల్లో కోతలు ఎందుకు విధిస్తున్నారని ప్రశ్నించారు. ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని, వీరికి మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య హామీ ఇచ్చి నెరవేర్చలేదన్నారు. జిఓ 77తో పేద విద్యార్థులను పిజి విద్యకు దూరం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టళ్ల విద్యార్థులు ఆకలి కేకలతో అలమటిస్తున్నా ప్రభుత్వానికి కనపడటం లేదా అని ప్రశ్నించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను రూ.3 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

అరెస్టులను తీవ్రంగా ఖండించిన సిపిఎం

సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థులను అరెస్టు చేయడాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. అజిత్ సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు కె ప్రసన్న కుమార్, ఎ అశోక్, సహాయ కార్యదర్శులు కిరణ్, పెద్దిరాజు, వినోద్ కుమార్ తదితరులను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు పరామర్శించారు. అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వారిపై కేసులు బనాయించడం అమానుషమని పేర్కొన్నారు. విజయవాడ ధర్నాకు రాకుండా హిందూపురం, పెనుగొండ, మడకశిర, కదిరి, కడప, కర్నూలు తదితర ప్రాంతాల్లో కూడా విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్టులు చేశారని, ఇది గర్హనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల, హాస్టల్ విద్యార్థుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు.

విద్యార్థుల అరెస్టు సిగ్గుచేటు : కెవిపిఎస్

న్యాయమైన సమస్యల పరిష్కారం ఆందోళన చేస్తున్న విద్యార్థులను అరెస్టు చేయడం సిగ్గుచేటని కెవిపిఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓ నల్లప్ప, అండ్ర మాల్యాద్రి విమర్శించారు.

బిజెపితో వెళ్లే అంశంపై చంద్రబాబు, పవన్ పునరాలోచించాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బిజెపితో కలిసి వెళ్లాలని భావిస్తున్న చంద్రబాబు, పవన్‌కల్యాణ్ మరోసారి ఆలోచించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ సూచించారు. విశాఖపట్నంలో 19,703 ఎకరాల్లో విస్తరించి ఉన్న విశాఖ స్టీల్ ఫ్యాక్టరీలో 1400 ఎకరాలు అమ్మాలని కేంద్రం నిర్ణయించిందని, దాన్ని దక్కించుకోవడానికే సిఎం జగన్‌తో అదానీ భేటీ అయ్యారని విమర్శించారు. శనివారం విజయవాడలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఉన్న భూములను విక్రయించాలని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ అమిత్‌గుప్తాకు కేంద్రం బాధ్యతలు ఇచ్చిందన్నారు. ఈ నేపథ్యంలోనే జగన్, అదానీ భేటీ జరిగిందని తెలిపారు. భూములు తీసుకున్న అదానీ క్విడ్‌ప్రోకో ద్వారా జగన్‌మోహన్‌రెడ్డికి రూ.1400 కోట్లు ఇవ్వనున్నారని ఆరోపణలొస్తున్నాయన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే లౌకిక రాజ్యానికి విఘాతం కలుగుతుందని అన్నారు. రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోందని తెలిపారు. అంగన్‌వాడీల నుంచి ప్రజాసంఘాల నాయకులు, ప్రతిపక్ష నేతల గొంతు నొక్కేస్తున్నారని చెప్పారు. మోడీ, అమిత్ షా సహకారం లేనిదే చంద్రబాబును అరెస్టు చేయడం జరగదన్నారు. కమ్యూనిస్టులు అమ్ముడుపోయారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలు జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినట్లుగానే తాము భావిస్తున్నామన్నారు. కేంద్రంలో మోడీని, రాష్ట్రంలో జగన్‌ను గద్దెదించే లక్ష్యంతో పని చేస్తున్న తమతో కలిసి వచ్చే పార్టీలను కలుపుకుని ముందుకెళతామని చెప్పారు. పోలీస్ ఉద్యోగార్థుల మెయిన్స్ పరీక్షలకు కనీసం రెండు నెలల సమయం ఇవ్వాలని, కోర్టు కేసుల పరిష్కారం కోసం తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ డిజిపికి రామకృష్ణ లేఖ రాశారు.

ఉపాధి హామీ పథకం రక్షణ కోసం 11న దేశావ్యాప్త ఉద్యమం

- వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట్
- బిజెపి విధానాల వల్ల అర్ధాకలితో పేదలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉపాధి హామీ పథకం చట్టాన్ని రక్షించాలని కోరుతూ అక్టోబరు 11న దేశవ్యాప్తంగా నిరసన చేపట్టాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ పిలుపునిచ్చారు. విజయవాడలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన మాట్లాడుతూ.. కోట్లాది మంది పేదలకు పట్టెడన్నం పెడుతున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో రూ.లక్ష కోట్ల నుండి రూ.70 వేల కోట్లకు తగ్గించి తీవ్ర నష్టం కలిగించారని వివరించారు. కొత్త విధానాలు ప్రవేశపెట్టి కూలీలను పనుల నుండి దూరం చేయడం ద్వారా చట్టాన్ని బలహీనపరచడానికి బిజెపి ప్రభుత్వం పూనుకుందని పేర్కొన్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకు ఇస్తున్న రాయితీలన్నీ తగ్గిస్తోందని, ఆహార భద్రతకు ఇస్తున్న సబ్సిడీని రూ.2.90 లక్షల కోట్ల నుండి రూ.2 లక్షల కోట్లకు తగ్గించిందని తెలిపారు. బహిరంగ మార్కెట్లో నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వల్ల పేదలు కొనుగోలు శక్తిలేక అర్ధాకలితో జీవిస్తున్నారని అన్నారు. పేదలకిస్తున్న సంక్షేమ పథకాలకు నిధులు ఆపేసిందని, ఐదుకోట్ల కుటుంబాలకు అన్నం పెడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టానికి నిధులు భారీగా కోత విధించడం వల్ల రానున్న కాలంలో గ్రామీణ పేదలకు తీవ్రమైన ఉపాధి సమస్య ముందుకొస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో చట్ట రక్షణ కోసం పేదలు పెద్దయెత్తున నిరసనలో పాల్గొనాలని కోరారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అక్టోబరు 18న ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం ఏలూరులో భారీ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. అసైన్డ్ భూములను భూస్వాములకు కట్టబెట్టడానికి చట్టాన్ని సవరించి దళితులకు తీవ్రమైన నష్టం చేశారని వివరించారు. ఉపాధి, భూమి, సామాజిక న్యాయం కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని సమావేశంలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో నాయకులు కెవి నారాయణ, కె ఆంజనేయులు, కె కళ్యాణ్, జె సత్యనారాయణ, వి శివనాగరాణి, జి సింహాచలం, ఎం పెద్దన్న పాల్గొన్నారు.

అమరావతి రింగ్ రోడ్డులో 'క్విడ్ ప్రో కో' : మంత్రి సురేష్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రతిపాదనలలో క్విడ్‌ప్రో కో జరిగిందని, భూముల కొనుగోళ్ల వ్యవహారం నారా లోకేష్ కనుసన్నల్లోనే నిర్వహించారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆరోపించారు. ఒంగోలులో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. అంతర్జాతీయ స్థాయి నగరంగా అమరావతిని నిర్మిస్తామని రంగుల ప్రపంచాన్ని ప్రజలకు చూపించి చంద్రబాబు నమ్మక ద్రోహం చేశారని మండిపడ్డారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డులో జరిగిన అవకతవకలపై సిఐడి విచారణ జరిపి, సాక్ష్యాధారాలను సేకరించి, ఎఫ్ఐఆర్ నమోదు చేసి అందులో 420, 408, 34, 35 వంటి సెక్షన్లు వేసిందన్నారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డులో లింగమనేని ఎస్టేట్ ప్రయివేట్ లిమిటెడ్, మాజీ మంత్రులు పి.నారాయణ, నారా లోకేష్ లబ్ధిదారులుగా ఉన్నారని ఆరోపించారు. ఎపి సిఆర్‌డిఎ చైర్మన్‌గా చంద్రబాబు నాయుడు, వైస్ చైర్మన్‌గా పి.నారాయణ ఉన్నారన్నారు. 1131 ఎకరాలు భూసేకరణ చేయాలని, ఇందుకు రూ.2100 కోట్లు పరిహారం చెల్లించాలని అంచనాలు రూపొందించారన్నారు. మొదట ప్రాజెక్ట్ వ్యయం రూ.5900 కోట్లు అవుతుందని అంచనా వేశారన్నారు. ఆప్షన్-1లో ఇన్నర్ రింగ్ రోడ్డు 94 కిలోమీటర్లు ఉంటే అప్షన్-2లో 97.5 కిలోమీటర్లకు పెంచారని విమర్శించారు. ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయం ఆప్షన్-1లో 5900 కోట్లు ఉంటే ఆప్షన్-2లో రూ.6250 కోట్లకు పెరిగిందని, రూ.350 కోట్లు అదనంగా పెంచారని తెలిపారు. అమరావతి మాస్టర్ ప్లాన్ కోసం సుమారు రూ.28.76 కోట్లు ప్రజాధనం ఖర్చు చేశారన్నారు. సింగపూర్ కన్సార్టియం డ్రాఫ్ట్ నోటిఫికేషన్ చేసిన తరువాత రివైజ్డ్ నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. చెన్నైకి చెందిన స్టబ్ కన్సల్టెన్సీకి మాస్టర్ ప్లాన్ ఎలైన్‌మెంట్ నోటిఫికేషన్ కోసం సుమారు రూ. ఆరు కోట్లు చెల్లించారని, ఇందుకు సంబంధించిన మ్యాపులను ప్రెస్‌మీట్‌లో చూపించారు. నేరం చేసిన వారికి కోర్టుల ద్వారా శిక్ష పడుతుందని తెలిపారు.

అడుగడుగునా ఆదరణ...

- అంతటా అనూహ్య స్పందన
- 11వ రోజుకు ఉక్కు రక్షణ యాత్ర

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, విలేకరుల బృందం

సిపిఎం ఉక్కు రక్షణ యాత్రకు అడుగడుగునా ఆదరణ లభిస్తోంది. అన్ని తరగతుల నుంచీ అనూహ్య స్పందన వస్తోంది. గత నెల 20న విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ప్రారంభమై ఉత్తరాంధ్ర అంతటా సాగిన ఉక్కు రక్షణ యాత్ర 11వ రోజుకు చేరింది. శనివారం ఈ యాత్ర అక్కయ్యపాలెం, ఎఎస్ఆర్.నగర్, గురుద్వారా, సీతంపేట, బివికె సెంటర్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎవిఎన్ కళాశాల, కోడి పందాలవీధి, పూర్ణామార్కెట్, సిరిపురం, సత్యం జంక్షన్, సీతమ్మధార, హెచ్‌బి కాలనీ, కృష్ణా కాలేజీ, ఇసుకతోట, వెంకోజీపాలెం, ఎంవిపి.కాలనీ, ఉషోదయ, పెదవాల్తేరు, సిబిఐ జంక్షన్ల మీదుగా మద్దిలపాలెంలోని సిపిఎం కార్యాలయం వరకూ సాగింది. పలుచోట్ల జరిగిన సభలకు జనం పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నేతల ప్రసంగాలు వారిలో చైతన్యం నింపాయి. విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు నినాదం హోరెత్తింది. యాత్ర కొనసాగిన ప్రతిచోటా జనం నుంచి పూలవర్షం కురిసింది. సిపిఎం చేస్తున్న పోరాటానికి పలువురు మద్దతు తెలిపారు. పలుచోట్ల జరిగిన సభల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ 'ఉత్తరాంధ్రలో అన్ని చోట్లా మమ్మల్ని కన్నబిడ్డల్లా ప్రజలు చూసుకున్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటానికి మద్దతు తెలిపారు' అని వివరించారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరణ చేయడంలేదని బిజెపి రాజ్యసభ సభ్యుడు జివిఎల్.నరసింహారావు ప్రకటించడం కాదని, ప్రధాని మోడీ, కేంద్ర క్యాబినెట్ ప్రకటించాలని, అప్పుడే తాము విశ్వసిస్తామని తెలిపారు. ప్రజల నుంచి ఉక్కు పోరాటానికి అనూహ్య స్పందన లభిస్తుండడంతో వారిని పక్కదోవ పట్టించడానికి జివిఎల్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ఉక్కు ఉత్పత్తిని మోడీ సర్కారు అడ్డుకుంటోందని, ఏదో ఒక విధంగా స్టీల్‌ప్లాంట్‌ను బలహీనపరిచి, అమ్మివేయాలని చూస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేనలు మోడీ భజన చేస్తున్నాయే తప్ప ప్లాంట్ రక్షణ కోసం చిత్తశుద్ధితో పనిచేయడం లేదని విమర్శించారు. ఆయా సభల్లో పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావు, ఆర్‌కెఎస్‌వి.కుమార్, బి.జగన్, నగర నాయకులు యుఎస్ఎన్.రాజు, వి.కృష్ణారావు, డాక్టర్ జి.ప్రియాంక, పి.మణి పాల్గొన్నారు.

హారతులిచ్చి స్వాగతం పలుకుతున్న అంజయ్య నగర్ మహిళలు

2న నారా భువనేశ్వరి నిరాహారదీక్ష

- చంద్రబాబు చేసిన తప్పేంటి?
- త్వరలో జనసేనతో జాయింట్ యాక్షన్ కమిటీ : అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి- నంద్యాల కలెక్టరేట్

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా అక్టోబర్ 2న నారా భువనేశ్వరి ఒక్క రోజు నిరాహారదీక్ష చేస్తారని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. అదే రోజు రాత్రి ఏడు గంటలకు దేశం, రాష్ట్రంలోని ప్రజలు ఐదు నిమిషాలపాటు తమ ఇంట్లోని లైట్లు ఆర్పివేసి వరండాలోకి వచ్చి కొవ్వొత్తులతో నిరసన తెలపాలని కోరారు. నంద్యాలలో శనివారం జరిగిన టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత వారి కుటుంబాలను కలిసి ధైర్యం చెప్పి వారికి అండగా నిలబడే కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. అతి త్వరలో జనసేన పార్టీ నుంచి ఐదుగురిని, టిడిపి నుంచి ఐదుగురిని ఎంపిక చేసి జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటుకు నిర్ణయించుకున్నామని తెలిపారు. ఈ కమిటీ ద్వారా క్షేత్ర స్థాయిలో పోరాటం చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్... మచిలీపట్నం పర్యటనలో టిడిపి శ్రేణులు, నాయకులు పాల్గొని ఆయనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. టిడిపి ఆధ్వర్యాన ఇప్పుడు జరుగుతున్న కార్యక్రమాలను అక్టోబర్ 3 వరకు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

దోపిడీ పాలన నుంచి ప్రజలను మరల్చడానికే అరెస్టులు : బాలకృష్ణ

రాష్ట్రంలో జరుగుతున్న దోపిడీ పాలనపై వస్తోన్న వ్యతిరేకత నుండి ప్రజల దృష్టిని మరలించేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి... చంద్రబాబును అరెస్టు చేయించారని హిందూపురం ఎమ్మెల్యే, టిడిపి నాయకులు నందమూరి బాలకృష్ణ ఆరోపించారు. శనివారం నంద్యాలలో జరిగిన పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. సైబర్ గ్రిడ్‌లో రూ.రెండు వేల కోట్లు అవినీతి జరిగిందన్న ఆరోపణతో నారా లోకేష్‌ను అరెస్టు చేయాలని చూస్తున్నారన్నారు. ఇవన్నీ కక్షసాధింపులో భాగమేనని విమర్శించారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మోగిన మోత

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా కూడా సిఐడి అధికారులు నోటీసులు పంపారు.

సంబంధం లేని కేసులో ఇరికించారు : లోకేష్

ఇన్నర్ రింగ్ రోడ్డులో తన పాత్ర లేదని, ఎలాంటి సంబంధం లేని వ్యక్తులను కేసులో ఇరికించారని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. హెరిటేజ్‌లో తను షేర్ హోల్డర్‌ను మాత్రమే అని మీడియాతో చెప్పారు. తమ ఆస్తులు ప్రకటించిన వాటి కంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికి రాసిస్తానని అన్నారు. అక్రమ కేసులతో టిడిపిని అడ్డుకోవాలని చూస్తున్నారని, అందులో భాగంగానే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని విమర్శించారు. తను ఎక్కడికీ పారిపోలేదని, ధైర్యంగా కేసులను ఎదుర్కొంటానని చెప్పారు. నాలుగేళ్ల పాలనలో వైద్య రంగాన్ని భ్రష్టుపట్టించిన సిఎం జగన్ 'జగనన్న సురక్ష' పేరుతో ప్రచారార్భాటం చేయడం సిగ్గుచేటని టిడిపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయ స్వామి విమర్శించారు. డెంగీ, మలేరియా వంటి జ్వరాలతో ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోకుండా కక్షలుతో ప్రత్యర్థులను అన్యాయంగా జైలు పాల్జేస్తున్నారని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్ఐ, సిఐల ఉద్యోగోన్నతుల్లో జరిగిన అవినీతిలో సిఐడి డిజి సంజయ్ ఉన్నారని, ఎసిబి దాడుల్లో వెలుగులోకి వచ్చిందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. డిజిపి కార్యాలయంలో ఎసిబి జరిపిన సోదాలు, విచారణకు సంబంధించిన నివేదిక బయటపెట్టే ధైర్యం ముఖ్యమంత్రికి ఉందా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న మద్యం తయారీ, రవాణా, విక్రయాలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే సిబిఐ విచారణ జరిపించాలని టిడిపి అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ డిమాండ్ చేశారు.

2న 'జగనన్నకు వందనం'

- గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు చేసి నాలుగేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 2న జగనన్నకు వందనం పేరుతో కార్యక్రమం నిర్వహించనున్నట్లు గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షులు జానీబాషా తెలిపారు. కార్యక్రమ బ్రోచర్‌ను ఏపిఎన్‌జిఒ సంఘం ప్రధాన కార్యదర్శి శివారెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BENGALURU (SCCH-14)
M.V.C. No. 7034/2022
BETWEEN: Sri C. Venkataravana ... PETITIONER
AND: Sri Pittala Hussain Basha & another ... RESPONDENT
NOTICE TO 1st RESPONDENT
To, RESPONDENT No.1: Sri Pittala Hussain Basha, S/o. Pismail Major by age No.4-125, Indiranagar Yanamala Kuduru Penamaluru, Krishna District, Andhra Pradesh (State Code: 37) PIN-521139.
WHEREAS, the above Petitioner has filed the above claim petition claiming compensation of Rs. 50,00,000/- (Rupees Fifty lakhs) for the injuries sustained by Petitioner in a Road Traffic Accident and which was occurred on 18.11.2023 at about 8:00 A.M. near Panjuramma Temple, Byraganapalli Village, Srinivasapura Taluk, Kolar District, one Lorry bearing registration No.AP-39-UC-3258 belongs to you, hence you are hereby wanted to appear before this Hon'ble Court in person or by a pleader duly instructions on the **08/11/2023** at **11:00 A.M** to show cause against the said petition, failing which the matter will be disposed off exparte.
Given under my hand and seal of the court, on this 27/09/2023
By order of the Court, Assistant Registrar, Court of Small Causes, Bangalore.
Advocate for Petitioner
C.N. SONNAPPA
No.3, Cellars Floor, Amar Towers, 1st Cross, Gandhinagar, Bengaluru-560009.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.29/VMC/CDB/2023-24, Dt.30-09-2023
Engaging of 500 Nos of Contract workers for Special Sanitation Program to work in PH Section for SDMS Devasthanam for Dasara Festival-2023 (Total 2 Works)- Est Amount 63.00 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen @ **www.tender.apeprocurement.gov.in** Offline tender can be seen @ **http://vmc.ap.gov.in/searchTenders** & **http://www.ourvmc.org/engg/gentenders.asp**
Sd/-xxx
For Commissioner

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME బ్రాంచ్ (06830), డి.నెం.3-28-1914, 3వ అంతస్తు, 3వ లైన్, బృందావన్ గార్డెన్స్, క్రోమా షో రూమ్ పైన, గుంటూరు-522006. గుంటూరు జిల్లా
ఇ-వేలం ద్వారా వాహనం అమ్మకం
ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంకు నుండి వాహనములు కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనములను స్వాధీనం చేసుకొని **"యధాతథ స్థితి"** లో వాహనముల లోన్ తాలూకు అసలు బకాయి సొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఆన్‌లైన్ వేలమును ఆహ్వానించడమైనది.

ఋణగ్రహీత పేరు	వాహనము మోడల్	వాహనము నెం.	రిజర్వు ధర & ధరావత్తు
శ్రీ మేడిద అవినాష్, తండ్రి: బాబు రావు, డి.నెం.8-15-11, 2వ లైన్, మంగళదాస్ నగర్, గుంటూరు, గుంటూరు జిల్లా-522001.	ASHOK LEYLAND, U-4019 TT BS IV, Gas Filling Truck, Colour White	AP 07 TM 6962	రూ.24,00,000/- రూ.2,40,000/-
	ASHOK LEYLAND, U-4019 TT BS IV, Gas Filling Truck, Colour White	AP 07 TM 6964	రూ.24,00,000/- రూ.2,40,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 17-10-2023, సమయం మ॥ 12.00 గం.ల నుండి మధ్యాహ్నం గం.01.00 వరకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది & సమయం : 16-10-2023, సా॥ 04.00 గం.ల వరకు
బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను **రూ.10,000/-లతో** గుణింపు ఆన్‌లైన్‌లో హెచ్చించవలెను.
నియమ నిబంధనలు : **1)** రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. **2)** విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధర రెండు రోజులలోపు చెల్లించవలెను. చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. **3)** వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. **4) తేది.03.10.2023 నుండి 13.10.2023న ఉ.10 గం.ల నుండి సా.4 గం.ల వరకు (బ్యాంకు పనిదినములలో)** వాహనము తనిఖీ చేసుకోగలరు. వాహన తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబర్లు. **అసిస్టెంట్ జనరల్ మేనేజర్ : 84998 40009, డిప్యూటీ మేనేజర్: 76618 99995 & రికవరీ ఏజెంట్: 93475 44565. 5)** ఇతర వివరములకు **అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME బ్రాంచ్ (06830), గుంటూరు** నందు మరియు ఇ-వేలం కొరకు **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ ధరణికృష్ణ మొబైల్ నెం.9948182222** నందు సంప్రదించవచ్చును. ధరావత్తును చెల్లించు ఖాతా నెం. **39910190408, (IFSC: SBIN0006830),** అకౌంట్ పేరు: **Parking A/C with INB.**
తేది : 30.09.2023 — ప్రదేశం: గుంటూరు
సం/- అధీకృత అధికారి, SBI,SME బ్రాంచి, గుంటూరు

HDB FINANCIAL SERVICES హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.
నమోదిత కార్యాలయం: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-09.
శాఖ కార్యాలయం: #76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవానీ టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనుక, భవానీపురం, విజయవాడ-520012.
అనుబంధం IV - స్వాధీనత నోటీసు
రూల్ 8(1) చూచుట (స్థిరాస్తి కొరకు)
ఏదైతే, మెస్సర్స్. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారైన దిగువసంతకందారుడు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 క్రింద మరియు యొక్క సెక్షన్ 13(12) (3) మరియు ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధనల ప్రకారం 22.05.2023 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. లోను ఎ/సి నంబు.1888081, పిలువబడిన దరఖాస్తుదారుడు/సహా-దరఖాస్తుదారులు/హామీదారులు, 1. మల్లాది విజయలక్ష్మి, డో.నం.6-23, ఉమా శంకర్ నగర్, 4వ లైన్, కానూరు, విజయవాడ-520007. 2. మల్లాది శైలజ, డో.నం.6-23, ఉమా శంకర్ నగర్, 4వ లైన్, కానూరు, విజయవాడ-520007. 3. అనసూయ సా మిల్, డో.నం.1-116, తాడిగడప పెనమలూరు, విజయవాడ-521137. 4. మల్లాది శ్రీనివాసరావు, డో.నం.6-23, ఉమా శంకర్ నగర్, 4వ లైన్, కానూరు, విజయవాడ-520007, నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి ఉన్న రూ॥32,09,811/- (ముప్పై రెండు లక్షల తొమ్మిది వేల ఎనిమిది వందల పదకొండు రూపాయలు మాత్రమే) 19.06.2023 నాటికి పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించాలని సదరు నోటీసులో పేర్కొనడం జరిగింది.
దరఖాస్తుదారుడు/సహా-దరఖాస్తుదారులు/హామీదారుడు, మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనారు, దరఖాస్తుదారుడు/సహా-దరఖాస్తుదారులు/హామీదారుడు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 చదువుతూ సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద అతని అధికారాలను నిర్ణయించి అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థిని 27 సెప్టెంబర్, 2023వ తేదీన దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకున్నాడు.
ముఖ్యంగా దరఖాస్తుదారుడు/సహా-దరఖాస్తుదారులు/హామీదారుడు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్సియల్స్ లిమిటెడ్‌కు 19.06.2023 నాటికి రూ.32,09,811/- (ముప్పై రెండు లక్షల తొమ్మిది వేల ఎనిమిది వందల పదకొండు రూపాయలు మాత్రమే) మరియు దానిపిమ్మట వడ్డీ చెల్లించి జరుపవచ్చు.
దరఖాస్తుదారుడు/సహా-దరఖాస్తుదారులు/హామీదారుడు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను ఆహ్వానించడమైనది.
షెడ్యూల్- స్థిరాస్తి వివరణ:
సెక్యూరిటీస్ యొక్క షెడ్యూల్-1: కృష్ణాజిల్లా, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రీ, కానూరు గ్రామం డిఓ పంచాయతీ యొక్క ఆర్.ఎస్. 253/2ఎ, మూల్యాంకనం నం.4983, సైట్ పరిధిలో 257-4 చ.గ.లు. (215-21 చ.మీ.లు.) తో పాటు గ్రౌండ్, ఒకటవ మరియు రెండవ అంతస్తుల ఆర్‌సిసి భవనం అందులో బేరింగ్ డో.నం.6-23 ఉన్న హద్దులు : ఉత్తరం: పొటులూరి అన్నపూర్ణమ్మ ఆస్తి, దక్షిణం: 33 అ.లు. వెడల్పు రోడ్డు, తూర్పు: బొడ్డపాటి తులసి కుమార్ ఆస్తి, పడమర: వీరపనేని జయశ్రీ ఆస్తి.
తేది: 27.09.2023 — ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.

రాజధాని రైతులకు కౌలుపై మీనమేషాలు

- కోర్టును ఆశ్రయించిన వారికే చెల్లింపులు
- సిఐడి దర్యాప్తుతో అసైన్డు భూములకు రెండేళ్లుగా నిలిపివేత

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని నిర్మాణం కోసం తొమ్మిదేళ్ల క్రితం భూములు ఇచ్చిన రైతులకు ప్రతి ఏటా ఇచ్చే వార్షిక కౌలు అందజేయడంలో గత మూడేళ్లుగా తీవ్ర జాప్యం జరుగుతోంది. 2016 నుంచి 2019 వరకు ఏటా ఏప్రిల్ నుంచి మే చివరిలోగా వార్షిక కౌలు సొమ్ము రైతుల ఖాతాల్లో జమయ్యేది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2020 నుంచి ఏటా జూన్ నుంచి ఆగస్టులోగా జమ చేస్తూ వచ్చింది. ఈ ఏడాది ఇంత వరకు రైతుల ఖాతాల్లో వార్షిక కౌలు జమ కాలేదు. తమకు కౌలు సొమ్ము రాలేదని కోర్టును ఎవరైతే ఆశ్రయిస్తున్నారో వారికి మాత్రమే కౌలు చెల్లింపులు జరుగుతున్నాయి. మంగళగిరి మండలంలో టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రైతులు పెద్ద సంఖ్యలో హైకోర్టును ఆశ్రయించారు. వీరిలో దాదాపు 2,400 మందికి ఈ ఏడాది వార్షిక కౌలు జమైంది. మిగతా వారికి ఇంతవరకూ జమకాలేదు. కోర్టులో పిటిషన్ వేయగానే సంబంధిత పిటిషన్‌దారులకు కౌలు చెల్లిస్తున్న సిఆర్‌డిఎ అధికారులు... మిగతా వారి గురించి పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. రాజధాని నిర్మాణ నిమిత్తం 2015లో సిఆర్‌డిఎకు భూములు అప్పగించిన 22,736 మంది రైతులకు పదేళ్లపాటు ఏటా పది శాతం పెంచేలా అప్పటి టిడిపి ప్రభుత్వం రాజధాని రైతులకు కౌలు సాయం ప్రకటించింది. మెట్ట భూములకు ఎకరాకు రూ.30 వేలు, మూడు పంటలు పండే జరీబు భూముల రైతులకు ఎకరాకు రూ.50 వేలు కౌలు అప్పటి టిడిపి ప్రభుత్వం నిర్ధారించింది. ఈ మొత్తంపై ఏటా పది శాతం సొమ్ము పెంచి రైతుల ఖాతాల్లో జమయ్యేలా గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తోన్నా, చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూ సమీకరణలో 22,736 మంది రైతులు 33,717 ఎకరాల భూములు ఇవ్వగా, వీరికి 2015 నుంచి 2019 వరకు సకాలంలో కౌలు డబ్బులు వారి ఖాతాల్లో జమయ్యాయి. 2020 నుంచి ఏటా జాప్యం జరుగుతోంది. కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన వారికి మాత్రమే 2021 నుంచి ఏటా రైతులకు కౌలు సాయం అందిస్తున్నారు. ఈ ఏడాది మేలో ఇవ్వాల్సిన కౌలు సొమ్ము ఇంతవరకు రైతుల ఖాతాల్లో జమ కాలేదు. గత రెండేళ్లుగా అసైన్డు రైతులకు కూడా కౌలు పరిహారం నిలిచిపోయింది. 29 గ్రామాల్లో మూడు వేల మంది అసైన్డు రైతులు ఉన్నారు. వీరి భూములు కూడా రాజధానికి తీసుకున్నారు. అసైన్డు భూముల అప్పగింతలో అక్రమాలు జరిగాయని సిఐడి అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ దర్యాప్తు పెండింగ్‌లో ఉండడంతో మూడు వేల మంది అసైన్డు రైతులకు కౌలు పరిహారం నిలిపివేశారు. ఏ భూమి వివాదంలో ఉంటే ఆ భూమికి పరిహారం నిలిపివేయాలని, అందరికీ నిలిపివేయడం సరికాదని అసైన్డు రైతులు గత రెండుళ్లుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

వెంటనే చెల్లించాలి

రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు వెంటనే వార్షిక కౌలు చెల్లించాలి. మేలో ఇవ్వాల్సిన కౌలు సొమ్ము ఇప్పటి వరకు ఇవ్వకపోవడం దారుణం. అసైన్డు రైతులకు కౌలు సొమ్ము రెండేళ్లుగా నిలిపివేయడం తగదు. ఒకటి రెండు భూములకు సంబంధించి వివాదం ఉంటే, వారికి ఆపాలని కానీ, మూడు వేల మంది అసైన్డు రైతులకూ కౌలు సొమ్ము ఇవ్వకపోవడం సరికాదు. సిఐడి దర్యాప్తు పేరుతో బడుగు, బలహీన వర్గాల రైతులను ఇబ్బంది పెడుతున్నారు.

-ఎం.రవి, సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి

ఐదుగురు ఉపాధ్యాయులు సస్పెన్షన్

- 10మంది ఉపాధ్యాయులకు షోకాజ్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఇటీవల రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ పర్యటన సందర్భంగా విధుల్లో నిర్లక్ష్యం వహించారంటూ విజయనగరంలోని కస్పా మున్సిపల్ హైస్కూల్‌లో ఇద్దరు స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను, అర్ కె ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎంతో సహా ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ డిఇఒ బి.లింగేశ్వరరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

10 మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

గత శనివారం నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్‌కు హాజరు కాని నలుగురు ఉపాధ్యాయులకు, మధ్యాహ్నం పూట గైర్హాజరైన మరో ఆరుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులను జారీ చేశారు. మరో వైపు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ పర్యటనలో సరిగా విధి నిర్వహణ చేయడం లేదంటూ ఆయన ఆదేశాల మేరకు విజయనగరం మండల ఒకటి, రెండు ఎంఇఒలకు, కస్పా హైస్కూల్ హెచ్‌ఎంకు ఛార్జ్ మెమోలు జారీ అయినట్లు తెలిసింది.

పరీక్షల వాయిదాకు ఎస్‌ఐ అభ్యర్థుల ధర్నా

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఎస్‌ఐ మెయిన్ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ కాకినాడ కలెక్టరేట్ సమీపంలో ధర్నా చౌక్ వద్ద నిరుద్యోగులు శనివారం ఆందోళన చేపట్టారు. మెయిన్ పరీక్షకు సన్నద్ధం కావడానికి రెండు నెలలు గడువు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎపి ఉద్యోగ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 550 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. తమకు న్యాయం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎస్‌ఐ, కానిస్టేబుల్ పరీక్షపై ఉన్న కోర్టు కేసులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎత్తు, కొలతలలో తేడాలను సవరించి మళ్లీ కొలవాలని కోరారు. ఈ సందర్భంగా డివైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతోందన్నారు. పోలీస్ అధికారుల తీరు సైతం నిరుద్యోగుల్లో గందరగోళానికి కారణం అవుతోందని తెలిపారు. ఫిజికల్ ఈవెంట్స్ మెయిన్ పరీక్షలకు ఎంత వ్యవధి ఉండాలో ప్రభుత్వానికి, పోలీసు ఉన్నతాధికారులకు తెలియకపోవడం శోచనీయమన్నారు. మెయిన్ పరీక్షను రెండు నెలల పాటు వాయిదా వేయకపోతే 30 వేల మంది అభ్యర్థులతో కలిసి డిజిపి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఎసిబికి పట్టుబడ్డ నల్లపాడు ఎస్‌ఐ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

కేసు నుంచి తప్పించేందుకు బాధితుడి నుంచి లంచం తీసుకుంటూ గుంటూరు జిల్లా నల్లపాడు ఎస్‌ఐ ఎసిబి అధికారులకు పట్టుపడ్డాడు. ఎసిబి అధికారుల కథనం ప్రకారం... నల్లపాడు పోలీసు స్టేషన్ పరిధిలో ఓ స్థల వివాదంలో మహిళ చేసిన ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో నిందితుడిని అరెస్టు నుంచి తప్పించేందుకు ఎస్‌ఐ కట్టా వెంకటయ్య రూ.50 వేలు డిమాండ్ చేశారు. నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వి.లక్ష్మీనారాయణ నుంచి తొలుత రూ.10 వేలు తీసుకున్నాడు. తర్వాత రూ.40 వేలు ఇవ్వాలని ఎస్‌ఐ ఒత్తిడి చేశారు. దీంతో ఆయన ఎసిబి అధికారులను ఆశ్రయించారు. గుంటూరు భవానీనగర్ ఒకటో లైనులోని తన ఇంటి వద్ద రూ.40 లంచం వేలు తీసుకుంటుండగా ఎసిబి అధికారులు దాడి చేసి ఎస్‌ఐను పట్టుకున్నారు. ఆయనను అరెస్టు చేశారు.

నేడు యుటిఎఫ్ స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

కృష్ణా జిల్లా కంకిపాడులోని అయానా కన్వెన్షన్ హాలులో అక్టోబర్ 1న యుటిఎఫ్ స్వర్ణోత్సవ ప్రారంభంకానున్నాయి. ఈ వేడుకలకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. స్వర్ణోత్సవాల్లో భాగంగా అనంతపురం జిల్లా హిందూపురం నుండి, శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుండి చేపట్టిన రెండు ప్రచార జాతాలు ఆదివారం రాత్రి విజయవాడ చేరుకున్న విషయం తెలిసిందే. ఆదివారం ఉదయం 9 గంటలకు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగే ఈ ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విశిష్ట అతిథులుగా ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, సాహితీవేత్త తెలకపల్లి రవి, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు హాజరుకా నున్నారు. గౌరవ అతిథులుగా మండలిలో పిడిఎఫ్ మాజీ ఫ్లోర్‌లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జీ, టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎ.నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, చావా రవితోపాటు ప్రత్యేక ఆహ్వానితులుగా పలువురు ప్రముఖులు పాల్గొననున్నారు. ఈ వేడుకల్లో గత యాభై ఏళ్లలో యుటిఎఫ్ సాధించిన విజయాలు, పోరాటాలు, మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుని భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించుకోనున్నారు

జీడికి గిట్టుబాటు ధర, సమగ్రాభివృద్ధికి బోర్డు

10న పలాసలో రాష్ట్ర సదస్సు : సిపిఎం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జీడికి గిట్టుబాటు ధర, జీడి పంట సమగ్రాభివృద్ధిపై ఈనెల పదో తేదీన శ్రీకాకుళం జిల్లా పలాసలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి తెలిపారు. సదస్సుకు ముఖ్య వక్తలుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్, రైతుసంఘం రాష్ట్ర నాయకులు ఎం.సూర్యనారాయణ హాజరవుతారని చెప్పారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. జీడి రైతులకు గిట్టుబాటు ధర లేక తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర కోసం 180 రోజులుగా రైతులు చేస్తోన్న ఆందోళనకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతోందన్నారు. జీడి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ముఖ్యమంత్రికి గతంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి లేఖ రాశారని గుర్తు చేశారు. జీడి పంటకు మద్దతు ధర కల్పించాలని, జీడి పంట, జీడి పరిశ్రమను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు బోర్డు ఏర్పాటు కోసం రైతులు ఇన్ని రోజులుగా ఆందోళన చేస్తుంటే, స్థానిక మంత్రి అప్పలరాజు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రైతుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు.

ఒపిఎస్ అమలు కష్టం : మంత్రి బొత్స

ప్రజాశక్తి-విజయనగరం : పాత పెన్షన్ స్కీమ్ అమలు అనేది కష్టసాధ్యమైన వ్యవహారమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. విజయనగరంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ విధానాన్ని ఉద్యోగులకు వివరించామని, సమస్యలు ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నుంచి సలహాలు స్వీకరిస్తామని చెప్పారు. తమ దృష్టికి తెచ్చిన అంశాలను పరిశీలించి అమలు చేస్తామని పేర్కొన్నారు..

జలవనరులకు మరో వంద కోట్లు

- రాష్ట్రానికి నబార్డ్ నుంచి లేఖ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

నబార్డ్ ద్వారా రాష్ట్రాల్లోని భారీ మధ్య తరహా నీటి పథకాలకు అందించే ఎల్ఐటిఎఫ్ (లాంగ్ టర్మ్ ఇరిగేషన్ ఫండ్)ను మరో రెండేళ్ల పొడిగిస్తూ నిర్ణయించారు. ఇందులో భాగంగా రాష్ట్రానికి మరో వంద కోట్లు అదనంగా రానున్నాయి. ఈ మేరకు నబార్డు నుండి రాష్ట్రానికి సమాచారం అందింది. ఇప్పటికే ఈ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాల్లోని 99 పథకాలకు నిధులు అందిస్తున్నారు. ఇందులో రాష్ట్రానికి సంబంధించి పోలవరం ప్రాజెక్టుతోసహా ఎనిమిది పథకాలు ఆర్థిక లబ్ధి పొందుతున్నాయి. ఇప్పటివరకు ఈ పథకాలకు 517.87 కోట్లు కేటాయించగా, అందులో 489.34 కోట్లు విడుదల కూడా చేశారు. ఇంకా 24.53 కోట్లు వినియోగించుకునే అవకాశం రాష్ట్రానికి ఉంది. ఈ నేపథ్యంలోనే అన్ని రాష్ట్రాలకు ఈ పథకాన్ని 2025-26 వరకు పొడిగించాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే కొత్త పథకాలకు కాకుండా ఇప్పటికే కొనసాగుతున్న పథకాలకే ఈ పొడిగింపు వర్తించనుంది. ఈ పొడిగింపునకు సంబంధించి పాత ఒప్పందానికి సవరణ చేసుకోవాల్సి ఉంటుందని నబార్డ్ పేర్కొంది.

బండారుపై డిజిపికి మహిళా కమిషన్ లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

టిడిపి రాష్ట్ర నాయకులు బండారు సత్యనారాయణ మూర్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డిజిపికి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ లేఖ రాశారు. మంత్రి రోజాపై బండారు సత్యనారాయణమూర్తి వ్యాఖ్యలు జుగుప్సాకరంగా ఉన్నాయని, వాటిపై సీరియస్‌గా స్పందించాలని కోరారు. అలాగే దీనిపై జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

2న సంతకాల సేకరణ

- డిసెంబరు 4న చలో పార్లమెంటు
- కెవిపిఎస్, వ్యకాస వెల్లడి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సామాజిక న్యాయంతోపాటు దళిత, గిరిజన హక్కుల కోసం అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా విజయవాడలోని లెనిన్ సెంటర్‌లో బహిరంగ సభతోపాటు సంతకాల సేకరణ ప్రారంభిస్తున్నట్లు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని అన్ని దళిత, గిరిజన కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి సంతకాలు సేకరించాలని వారు పిలుపునిచ్చారు. సంతకాలను సేకరించి డిసెంబర్ 4న చలో పార్లమెంటు సందర్భంగా కోటి సంతకాలను రాష్ట్రపతికి అందజేస్తామన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ హయాంలో దళితులపై దాడులు పెరిగాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దళితులకు ఉన్న చట్టాలను కఠినంగా అమలు చేయాలన్నారు. భూమి లేని నిరుపేద దళితులకు ఐదెకరాలు కేటాయించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సెక్టారులో రిజర్వేషన్ కోటా అమలు చేయాలన్నారు. కేంద్ర బడ్జెట్ సబ్‌ప్లాన్‌లో కేటాయించిన నిధులు దళితుల కోసం ఖర్చు చేయాలన్నారు.

2న గాంధీ విగ్రహాల వద్ద సర్పంచుల నిరసన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దారి మళ్లించిన పంచాయతీల నిధులను తిరిగి ఖాతాల్లోకి జమ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 2న మహాత్మాగాంధీ విగ్రహాల వద్ద నిరసన చేపట్టాల్లని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి ప్రతాపరెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 12,918 గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా పంపిన రూ.8,660 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. ఈ మొత్తన్ని తిరిగి పంచాయతీల ఖాతాల్లోకి జమ చేయాలన్నారు. వలంటీర్లు, గ్రామ సచివాలయాలను గ్రామ సర్పంచుల ఆధీనంలోనే పని చేయించాలన్నారు. చట్ట ప్రకారం ఉపాధి హామీ పథకం నిధులను గ్రామ పంచాయతీలకు కేటాయించాలన్నారు. గ్రామ పంచాయతీలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రూ.2000 నోట్ల మార్పిడికి గడువు పెంపు

- అక్టోబర్ 7వరకు అవకాశం : ఆర్‌బిఐ వెల్లడి

ముంబయి : రూ.2,000 నోట్ల మార్పిడికి గడువు పెంచుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) నిర్ణయం తీసుకుంది. పెద్ద నోటు మార్పిడి, డిపాజిట్‌కు తొలుత సెప్టెంబర్ 30 నాటికి గడువు విధించిన విషయం తెలిసిందే. అక్టోబర్ 7వరకు ప్రజలు నోట్లను మార్చుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు ఆర్‌బిఐ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. రూ.2000 నోట్ల ఉపసంహరణపై సమీక్ష జరిపిన ఆర్‌బిఐ మరోసారి నోట్లను మార్చుకునేందుకు గడువును పొడిగించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. అప్పటి వరకు ప్రస్తుతం చెలామణిలో ఉన్న రూ.2వేలనోట్లు చట్టబద్ధంగా చెల్లుబాటవుతాయని స్పష్టం చేసింది.

HDB FINANCIAL SERVICES హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.
నమోదిత కార్యాలయం: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-09.
శాఖ కార్యాలయం: #76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవానీ టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనుక, భవానీపురం, విజయవాడ-520012.
అనుబంధం IV - స్వాధీనత నోటీసు
రూల్ 8(1) చూచుట (స్థిరాస్తి కొరకు)
ఏదైతే, మెస్సర్స్. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారైన దిగువసంతకందారుడు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 క్రింద మరియు యొక్క సెక్షన్ 13(12) (3) మరియు ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధనల ప్రకారం 19.06.2023 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. లోను ఎ/సి నంబు.7736740, పిలువబడిన దరఖాస్తుదారుడు/సహా-దరఖాస్తుదారులు/హామీదారులు, 1. శ్రీ.వెంకట దుర్గా మల్లేశ్వరి బాడీ బిల్డింగ్ వర్క్స్, బ్లాక్ నం.2, ఫ్లాట్ నం.98, 1వ క్రాస్, 3వ రోడ్డు, జవాహర్ ఆటోనగర్, వార్డు-9, కృష్ణాజిల్లా, విజయవాడ-520007. ఇక్కడ కూడా: ఫ్లాట్ నం.102, గ్రౌండ్ ఫ్లోర్, సాయి శ్రీనివాసం అపార్ట్‌మెంట్స్, డో.నం.2-205/4 వద్ద, ఫ్లాట్ నం.16,17, విజయవాడ-520007. 2.తుమ్మల తేజశ్రీ, డో.నం.2-443/931, పి.నం.102, సాయి శ్రీనివాసం అపార్ట్‌మెంట్స్, కానూరు బిఎస్‌ఎన్‌ఎల్ ఇంజనీరింగ్ కాలనీ, కృష్ణాజిల్లా, విజయవాడ-520007. 3. సురేష్ దుధాల, డో.నం.2-443/931, పి.నం.102, సాయి శ్రీనివాసం అపార్ట్‌మెంట్స్, కానూరు బిఎస్‌ఎన్‌ఎల్ ఇంజనీరింగ్ కాలనీ, కృష్ణాజిల్లా, విజయవాడ-520007, నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి ఉన్న రూ॥56,12,293/- (యాభై ఆరు లక్షల పన్నెండు వేల రెండు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే) 19.06.2023 నాటికి పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించాలని సదరు నోటీసులో పేర్కొనడం జరిగింది.
దరఖాస్తుదారుడు/సహా-దరఖాస్తుదారులు/హామీదారుడు, మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనారు, దరఖాస్తుదారుడు/సహా-దరఖాస్తుదారులు/హామీదారుడు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 చదువుతూ సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద అతని అధికారాలను నిర్ణయించి అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థిని 27 సెప్టెంబర్, 2023వ తేదీన దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకున్నాడు.
ముఖ్యంగా దరఖాస్తుదారుడు/సహా-దరఖాస్తుదారులు/హామీదారుడు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్సియల్స్ లిమిటెడ్‌కు 19.06.2023 నాటికి రూ.56,12,293/- (యాభై ఆరు లక్షల పన్నెండు వేల రెండు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే) మరియు దానిపిమ్మట వడ్డీ చెల్లించి జరుపవచ్చు.
దరఖాస్తుదారుడు/సహా-దరఖాస్తుదారులు/హామీదారుడు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను ఆహ్వానించడమైనది.
సెక్యూరిటీస్ యొక్క షెడ్యూల్-1: సాయి శ్రీనివాసం అపార్ట్‌మెంట్స్ గ్రౌండ్ ఫ్లోర్ బేరింగ్ ఫ్లాట్ నం.102, డో.నం.2-205/4 వద్ద, ఫ్లాట్ నం.16, 17 విజయవాడ-520007. సరిహద్దులు : ఉత్తరం: ఫ్లాట్ నం.15-69.0 అ.లు., దక్షిణం: ఇతరులకు కంచెర్ల లక్ష్మయ్య మరియు ఇతరులు అమ్మిన ఆస్తి 75.9 అ.లు., తూర్పు: 30 అ.లు. వెడల్పు రోడ్డు 76.3 అ.లు., పడమర: ఇతరులకు ఉమ్మిది నరసింహం మరియు ఇతరులు అమ్మిన ఆస్తి 73.3 అ.లు.
సెక్యూరిటీ యొక్క షెడ్యూల్-2 : ఎ-షెడ్యూల్ లో ఉన్న సాయి శ్రీనివాసం యొక్క పేరు మరియు శైలి క్రింద గ్రౌండ్ ఫ్లోర్‌లో బేరింగ్ ఫ్లాట్ నం.102 (మూడు బెడ్ రూములు) తో ప్లింత్ ఏరియా 1330 చ.అ.లు. కామన్ ఏరియా మరియు 100 చ.అ.లు. కార్ పార్కింగ్ ఏరియా, ఉన్న హద్దులు : ఉత్తరం: మెట్లకేస్ మరియు కామన్ కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై.
తేది: 27.09.2023 — ప్రదేశం : కానూరు, విజయవాడ
సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.

HDB FINANCIAL SERVICES హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.
నమోదిత కార్యాలయం: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-09.
శాఖ కార్యాలయం: #76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవానీ టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనుక, భవానీపురం, విజయవాడ-520012.
అనుబంధం IV - స్వాధీనత నోటీసు
రూల్ 8(1) చూచుట (స్థిరాస్తి కొరకు)
ఏదైతే, మెస్సర్స్. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారైన దిగువసంతకందారుడు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 క్రింద మరియు యొక్క సెక్షన్ 13(12) (3) మరియు ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధనల ప్రకారం 22.05.2023 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. లోను ఎ/సి నంబు.6519237/29998559, పిలువబడిన దరఖాస్తుదారుడు/సహా-దరఖాస్తుదారులు/హామీదారులు, 1. శ్రీ. నాగేశ్వరి గోల్డ్ వర్క్స్ శ్రీ నాగేశ్వరి గోల్డ్ వర్క్స్, డో.నం.11-57/1-27, షాప్ నం.1, 12 కొట్ల కాంప్లెక్స్, చాకలి సందు, శివాలయం వీధి, విజయవాడ-520002, ఆంధ్రప్రదేశ్. మరియు ఇక్కడ కూడా : డో.నం.1-1155, డో.నం.283/ఎ1, వార్డు నం.1, మూల్యాంకనం నం.1023001504, జి.టి.రోడ్డు, శ్రీనివాస మహల్ రోడ్డు, మంగళగిరి, గుంటూరు-522003, ఇక్కడ కూడా : డో.నం.1-1175, మున్సిపల్ వార్డు నం.1, మూల్యాంకనం నం.1023006775, డో.నం.276/బి1, బస్టాండ్ వద్ద, జిటి రోడ్డు, మంగళగిరి గుంటూరు-522503. 2. కంచర్ల శివశంకర్, డో.నం.1-1175, పార్క్ రోడ్డు, 1వ లైన్, శ్రీనివాస మహల్ వెనుక, మంగళగిరి గుంటూరు-522503, ఆంధ్రప్రదేశ్. 3. కంచర్ల వెంకట లక్ష్మి, డో.నం.1-1175, పార్క్ రోడ్డు, 1వ లైన్, శ్రీనివాస మహల్ వెనుక, మంగళగిరి గుంటూరు-522503, ఆంధ్రప్రదేశ్, నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి ఉన్న రూ॥85,30,076/- (ఎనభై ఐదు లక్షల ముప్పై వేల డెభై ఆరు రూపాయలు మాత్రమే) 11.05.2023 నాటికి పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించాలని సదరు నోటీసులో పేర్కొనడం జరిగింది.
దరఖాస్తుదారుడు/సహా-దరఖాస్తుదారులు/హామీదారుడు, మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనారు, దరఖాస్తుదారుడు/సహా-దరఖాస్తుదారులు/హామీదారుడు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 చదువుతూ సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద అతని అధికారాలను నిర్ణయించి అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థిని 26 సెప్టెంబర్, 2023వ తేదీన దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకున్నాడు.
ముఖ్యంగా దరఖాస్తుదారుడు/సహా-దరఖాస్తుదారులు/హామీదారుడు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్సియల్స్ లిమిటెడ్‌కు 11.05.2023 నాటికి రూ.85,30,076/- (ఎనభై ఐదు లక్షల ముప్పై వేల డెభై ఆరు రూపాయలు మాత్రమే) మరియు దానిపిమ్మట వడ్డీ చెల్లించి జరుపవచ్చు.
దరఖాస్తుదారుడు/సహా-దరఖాస్తుదారులు/హామీదారుడు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను ఆహ్వానించడమైనది.
షెడ్యూల్
స్థిరాస్తి వివరణ : ఎ.పి., గుంటూరు జిల్లా, మంగళగిరి ఎస్ఆర్ఓ అధికార పరిధిలోని మంగళగిరి గ్రామం వద్ద ఉన్న ఆర్.సి.సి. రూఫ్డ్ భవనం కలిగి ఉన్న గ్రౌండ్ మరియు ఒకటవ అంతస్తుల నిర్మాణం 60 చ.గ.లు. లేదా 50.16 చ.మీ.లు. బేరింగ్ డో.నం.1-1175, డో.నం.276/బి1 మున్సిపల్ వార్డు నం.1, హద్దులు : ఉత్తరం: పసుపులేటి నరసింహారావు ఆస్తి, దక్షిణం: మున్సిపల్ బజార్, తూర్పు: మున్సిపల్ బజార్, పడమర: అప్పికటల వెంకటేశ్వర్లు ఆస్తి.
సెక్యూరిటీల షెడ్యూల్-2 : ఎ.పి., గుంటూరు జిల్లా, మంగళగిరి ఎస్ఆర్ఓ అధికార పరిధిలోని మంగళగిరి గ్రామం వద్ద ఉన్న పాత ఆర్.సి.సి. రూఫ్డ్ భవన నిర్మాణ పరిధిలో 105 చ.గ.లు. లేదా 87.87 చ.మీ.లు., బేరింగ్ డో.నం.1-1155, డో.నం.283/ఎ1ఎ మున్సిపల్ వార్డు నం.1, హద్దులు : ఉత్తరం: షేక్ బీబీ జాన్ ఆస్తి-28.8" అ.లు., దక్షిణం: మున్సిపల్ బజార్-28.8" అ.లు., తూర్పు: మున్సిపల్ బజార్-33.6" అ.లు., పడమర: ఉమ్మడి గల్లీ బజార్-32.6" అ.లు.
తేది: 26.09.2023 — ప్రదేశం : మంగళగిరి
సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్. తరపున

పబ్లిక్ నోటీసు
ICICI Bank
రిజిష్టర్డ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, ల్యాండ్ మార్క్, రేస్ కోర్స్ సర్కిల్ వడోదర-390007
కార్పోరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈ), ముంబై-400051
శాఖా కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 40-1-127, 128 మరియు 129, మురళీ ఛాంబర్స్ ఎమ్.జి.రోడ్డు, విజయవాడ.
దిగువ రుణగ్రహీత/లు బ్యాంక్ నుండి వారి ద్వారా రుణాల సౌకర్యాలు అసలు మరియు వడ్డీ తిరిగిచెల్లించుటలో విఫలమైనారు మరియు రుణాలు నాన్-ఫర్‌ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడినాయి. వారి చివరిగా తెలిసిన చిరునామాల మీద సెక్షన్ 13 (2) యొక్క సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 క్రింద నోటీసు జారీచేయబడింది, అయినప్పటికీ ఇది తీసుకొనబడలేదు మరియు కావునా పబ్లిక్ నోటీసు ద్వారా వారు ఇక్కడ గమనించవలసిందిగా కోరుతున్నాము.

క్ర. సం	రుణగ్రహీత/సహా-రుణగ్రహీత/హామీదారుడు పేరు/(లోను ఖాతా నంబర్) మరియు చిరునామా	అమలు చేయబడిన సెక్యూర్డ్ అసెట్ వివరణ	పంపబడిన నోటీసు తేది/ నోటీసు తేది నాటికి బకాయిలు	ఎన్‌పిఎ తేది
1.	LAGTR00042398021/ చప్పిడి శ్రీనివాసరావు/44969/పెటసన్నెగండ్ల గుంటూరు/నరసరావుపేట/నరసరావుపేట-522614	Diesel 2.0 - MT - Sharp/ HECTOR/ HECTOR/ AP39HB6799	13-sep-23 Rs.11,13,335/-	08-Aug-2022
2.	LAGUD00040935557/ ఆకుల మోహన్ కుమార్/3/16 లాకు డౌన్, కురద/ గుడివాడ, కృష్ణ/విజయవాడ, ఆంధ్రప్రదేశ్/విజయవాడ-521356	ZXI AGS 1.2L/ WAGON R/ WAGON R/ AP39CP2666	13-sep-23 Rs.4,04,680/-	18-Jan-2021
3.	LACKT00038690042/ కొత్తపల్లి వాసుబాబు/1 143 ఎడవల్లి/ఎడవల్లి గుంటూరు/గుంటూరు/గుంటూరు-522616	1.6 CRDI SX/ Verna/ Verna/ AP39AD6613	13-sep-23 Rs.4,85,717/-	12-Apr-2021
4.	LANAR00039384893/ అశోక్ గంగినేని/వెంకట రామయ్య గంగినేని/ డో.నం.2 73 రాజుపాలెం/నెమలిపురి గుంటూరు/నరసరావుపేట-522413	VXD/ 0/ Platinum Etios/ AP39BM1305	13-sep-23 Rs.10,24,407/-	31-Jan-2021
5.	LATEN00040813982/ గొల్లపూడి సురేష్‌బాబు/126 ఎ/చెన్నుపల్లివారి పాలెం/ చోడాయపాలెం/గుంటూరు-522264	1.4 S/ Creta/ Creta/ AP39DD9699	13-sep-23 Rs.4,73,242/-	13-Mar-2023
6.	LAGUD00040888402/ పుట్టి తుషార స్వప్న/కితినేని రోజ పుష్ప కుమారి/ 10 497 నాగవరప్పాడు/ఏలూరు రోడ్డు/గుడివాడ, ఆంధ్రప్రదేశ్/గుడివాడ-521301	VX-CVT DIESEL/ 0/ AMAZE/ AP39CT0033	13-sep-23 Rs.7,82,659/-	28-Feb-2021
7.	LANAR00041255799/ శిరోమణి చందవరపు/హరిబాబు చందవరపు/ డో.నం.19 863 2 13వ లైన్ హనుమాన్ నగర్/వినుకొండ గుంటూరు/ నరసరావుపేట-522647	S MT P/ 0/ AMAZE/ AP39DF3825	13-sep-23 Rs.5,28,954/-	16-Mar-2023
8.	LAGTR00041385168/ ఎస్ మురళీ మోహన్ రెడ్డి/ఎఫ్ నం.508 క్యాపిటల్ టవర్స్/గరుడాద్రి బ్లాక్స్ బైపాస్ తాడేపల్లి/గుంటూరు/గుంటూరు-522501.	4X4 AT/ MU-X/ MU-X/ AP39DT7007	13-sep-23 Rs.16,38,985/-	09-Aug-2021
9.	LAGTR00041444520/ వెంకటేశ్వరరావు మేజన్‌రావు/రాజశేఖర్ మేజన్‌రావు/ డో.నం.1141 29వ లైన్ శారద కాలనీ/గుంటూరు/గుంటూరు-522007.	2.4 ZX 7 STR/ Innova Crysta/ Innova Crysta/ AP39EJ7427	13-sep-23 Rs.22,71,521/-	30-May-2022
10.	LAGTR00041527380/ శ్రీ. కనకదుర్గా కాటన్ ట్రేడర్స్, దీని నాగమ్మ ఎతం ద్వారా ప్రాతినిధ్యం/డో.నం.3 63 మేడికొండూరు/గుంటూరు/గుంటూరు/ గుంటూరు-522438	SHARP - PETROL/ 0/ HECTOR/ AP39EZ0008	13-sep-23 Rs.15,39,323/-	07-Apr-2021
11.	LATEN00041744255/ ప్రభాకరరావు పాతపాటి/ 12 17 77 2 ఓలేటి వారి వీధి/రేపల్లి గుంటూరు/గుంటూరు/గుంటూరు-522265	Trendline 1.2L (P)/ Trendline 1.2L (P)/ Polo/ AP39EY2024	13-sep-23 Rs.4,43,822/-	30-Jul-2022
12.	LANAR00043623839/ నిర్మన్ ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్ అండ్ వర్క్స్, ముదెల లచ్చి రెడ్డి ద్వారా ప్రాతినిధ్యం/ముదెల చిన్నప్పరెడ్డి/1 117 మెయిన్ రోడ్డు రామాలయం వద్ద/చిన్న అగ్రహారం గుంటూరు-522437	1.5 E CRDI/ CRETA/ Creta/ AP39JS6064	13-sep-23 Rs.7,19,158/-	13-Mar-2023

పై రుణగ్రహీత/లు మరియు వారి హామీదారులు (వర్తించబడతారు) నోటీసు యు/ఎస్. 13(2), ప్రకారం ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలోపట బకాయిలు చెల్లించవలసిందిగా కోరుతున్నాము లేనియెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 నోటీసు యు/ఎస్. 13(2) నిబంధనల ప్రకారం తదుపరిగా మందడగు వేయడం జరుగుతుంది.
తేది: 30 సెప్టెంబర్, 2023 — ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., తరపున

సంపాదకీయం

హక్కుల కోసం...!

కొందరు నిర్మిస్తుంటారు...మరికొందరు కూలదోస్తుంటారు. ఇళ్లు, వీధులు, పురాతన భవనాలకే కాదు... జీవితాలను, మానవతను కూడా కూలదోస్తారు. తరతరాలుగా నిర్మించుకున్న సంస్కృతిని నేలమట్టం చేస్తారు. 'అధికారం చేతికి చిక్కిన నీడల్లో/ భూమి అంతటా మానవ హక్కులు ద్రోహం చేయబడ్డాయి/ స్వరాలు వణుకుతున్న చోట, స్వేచ్ఛలు మసకబారతాయి/ చీకట్లో అన్యాయం వర్ధిల్లుతుంది' అంటాడో కవి. సమాజ రక్షణ కోసం ఏర్పడిన రాజ్యం...మనిషితనాన్ని మరచిపోయి... మనుషి రక్తాన్ని మరిగినప్పుడు- ఈ దుష్ట సంస్కృతిని, నిరంకుశత్వాన్ని ప్రశ్నిస్తూ...'మేమూ మనుషులమే...మమ్మల్ని బతకనీయండి' అంటూ నినదించే పౌర సమాజ బృందాలు, కార్యకర్తల గొంతులను, బిగించిన పిడికిళ్లను బుల్డోజ్ చేస్తూ...అణచివేస్తుంటే...ఆ అణచివేతను, ఆ నిరంకుశత్వాన్ని ఎదిరించే పోరాటాలే మానవ హక్కులయ్యాయి. ఏ దేశంలోనైనా మానవ హక్కుల ఉల్లంఘన, అణచివేత... ఆందోళన కలిగించే విషయమే. 'ప్రజల మానవ హక్కులను తిరస్కరించడం అంటే...వారి మానవత్వాన్ని సవాలు చేయడమే' అంటాడు నెల్సన్ మండేలా. మానవ హక్కులు న్యాయమైన, సమానమైన సమాజానికి పునాది. జాతీయత, మతం, వర్గం, జాతి నేపథ్యంతో సంబంధం లేకుండా సమాజమంతటికీ లభించే సమానత్వం, గౌరవం, స్వేచ్ఛ కనీస అవసరం.

పౌర సమాజ బందాలను, కార్యకర్తలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అణచివేస్తోందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ విమర్శించింది. ఇందుకోసం ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ (ఎఫ్‌ఎటిఎఫ్) చేసిన సిఫార్సులను దుర్వినియోగం చేస్తోందని, ఆ సిఫార్సుల ఆధారంగా క్రూరమైన చట్టాలను అమలు చేసేందుకు పూనుకుంటున్నారని, స్వచ్ఛంద సంస్థల కార్యకలాపాలపై ఉగ్రవాద సంబంధమైన ఆరోపణలు మోపుతున్నారని ఆమ్నెస్టీ వెల్లడించింది. 'ఉగ్రవాదంపై పోరాటం పేరుతో చట్టాలను దుర్వినియోగం చేస్తూ... ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్నారని ఆమ్నెస్టీ తెలిపింది. అట్టడుగు వర్గాల ప్రజలు, మైనారిటీలు, వాతావరణ మార్పులపై పని చేస్తున్న 16 స్వచ్ఛంద సంస్థలలో 11 సంస్థల లైసెన్సులను ప్రభుత్వం ఏకపక్షంగా రద్దు చేసింది. భీమా కోరెగావ్ కేసులో ముస్లిం విద్యార్థి ఉమర్ ఖలీద్, కాశ్మీర్‌కు చెందిన మానవ హక్కుల కార్యకర్త ఖుర్రమ్ పర్వేజ్, పాత్రికేయుడు ఇర్ఫాన్ మెహ్రాజ్, మరో 16 మంది 2018 నుంచి ఎలాంటి విచారణ లేకుండా జైలులో మగ్గుతున్నారు. హక్కుల కోసం ఎవరు నినదించినా...మోడీ అంబుల పొది లోని ఒకే ఒక అస్త్రం అణచివేత. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల హక్కులను, వ్యక్తులను అణచివేస్తోంది మోడీ ప్రభుత్వం.

మనిషికున్నంత చరిత్ర మానవ హక్కులకు వుంది. మనిషి సాగించిన ప్రతి పోరాటంలోనూ, సాధించిన ప్రతి విజయంలోనూ మానవ హక్కులు అణచివేయబడటమో, సమున్నత స్థాయిలో విజయకేతనాన్ని ఎగురవేయడమో జరుగుతూనే వుంది. ప్రజాస్వామ్యానికి పుట్టిల్లని, నాగరికతకు మెట్టిల్లని చెప్పుకునే అమెరికాకు మానవ హక్కులను పాతరేసి, నెత్తుటేరులు పారించడం నిత్యకృత్యం. అలాంటి అమెరికాతో అంటకాగుతూ... ప్రజాస్వామ్యానికి పెద్దన్నగా చెప్పుకునే మోడీ నుంచి ఇంతకంటే ఆశించడం వ్యర్థమే. అహింసను పవిత్ర వ్రతంగా పెట్టుకున్న గాంధీజీ...'పిరికితనంతో బానిస జీవితం గడపడంకన్నా దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిది' అంటాడో సందర్భంలో. టాగూర్ స్వప్నించిన భయాందోళనలు, సంకుచిత దృక్కులు లేని స్వర్గసీమ కావాలీ దేశం. 'నా ఒక్కడి వల్లే ఈ దేశం మారిపోతుందా? అనుకునే ఏ ఒక్కడివల్లా ఈ దేశానికి ఉపయోగంలేదు' అంటాడు ఫైడల్ కాస్ట్రో. కార్పొరేట్- మతోన్మాద క్రీడలో అణచివేయబడుతున్న ప్రతి ఒక్కరూ గళమెత్తాలి. పిడికిలి బిగించాలి. 'ఎవరో వస్తారని... ఏదో చేస్తారని ఎదురు చూడకుండా' తన హక్కులను తానే కాపాడుకోవాలి. భావ వ్యక్తీకరణ అణచివేత నుంచి మూక దాడుల వరకు జరుగుతున్న ఉల్లంఘనలను ఎదుర్కోవాలి. 'బలవంతమైన స్పరము/ చలిచీమల చేత చిక్కి చావదె సుమతి' అన్నట్టుగా... వేయి గొంతులు ఒక్కటై పీచమణిచే రోజు దగ్గరలోనే వుందని గుర్తించాలి.

మహనీయుల మాట



విజ్ఞానాన్ని పొందాలనుకుంటే దానికోసం పరిశ్రమించక తప్పదు. శ్రమ పడటం అనేది జీవన సూత్రం.

- జాన్ రస్కిన్,

ఆంగ్ల రచయిత, తత్వవేత్త.

కెనడా-భారత్ వివాదం, వైరుధ్యాల సంక్లిష్టత

ప్రస్తుతం

తెలకపల్లి రవి

ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో దేశంలో పెరిగిన విద్వేషాల సెగ ఇప్పుడు విదేశాలకూ తాకుతున్నదా? విశ్వగురు బిరుదుతో ఊరేగుతా మనుకుంటే వివాదాలు కూడా విశ్వవ్యాపితమవుతున్నాయా? అధికృత దేశభక్తి జపం, దేశంలోనే గాక దేశం బయిట కూడా మోడీ మోత మోగించి ఆ గొప్పలతో ఓట్లు కొల్లగొట్టాలనే ఎత్తుగడ బెడిసికొడుతుందా? గత కొద్ది కాలంగా భారత్-కెనడాల మధ్య సాగుతున్న రాజకీయ దౌత్య వివాదం మరింత ప్రజ్వరిల్లడం ఆ కోణంలో చాలా ఆందోళనకరం అవుతున్నది. పాకిస్తాన్‌ను మినహాయిస్తే మరే దేశంతోనూ ఈ తరహా సమస్యలో మన దేశం చిక్కుకున్న దాఖలాలు లేవు. అలా అని మనకు విదేశాంగ విధానంలో సమస్యలు, సవాళ్లు లేనేలేవని కాదు. నిజానికి అమెరికా వత్తాసుగల పాకిస్తాన్ సాగించిన చొరబాట్లు ఎప్పుడూ వున్నాయి. అయితే వాటి తీరు వేరు. తమ దేశంలో ఖలిస్తానీ వాది 'ఖలిస్తాన్ టైగర్ ఫోర్స్' నాయకుడు హరదీప్ సింగ్ నిజ్జర్‌ను భారతీయ నిఘా అధికారులే చొరబడి హత్య చేశారనేందుకు బలమైన సాక్ష్యాలున్నాయని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర స్థాయిలో ముందుకు తెచ్చిన ప్రస్తుత ఆరోపణ వాటన్నిటికీ మించింది. మొన్న జరిగిన జి-20 సమావేశాల సందర్భంలోనూ ఐక్యరాజ్య సమితి వేదిక మీద కూడా కెనడా ఈ ఆరోపణ రికార్డు వినిపిస్తూనే వుంది. కెనడాకు అమెరికా బాహాటంగానే మద్దతు పలికింది. పంచనేత్రాలు (ఫైవ్‌ఐ)గా చెప్పబడే కెనడా, అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాల నిఘా సంస్థలు ఇందుకు గొంతు కలుపుతున్నాయి. అంటే ఇది నెమ్మదిగా మన దేశంపై ఒక ఉమ్మడి ఫిర్యాదుగా మారుతున్నదన్న మాట. వీటిని సకాలంలో సజావుగా పరిష్కరించుకోవలసిన బాధ్యత మన దేశంపై వుంది. లేకపోతే కెనడా భారత్ సంబంధాలకే గాక ఇతర దేశాలతో మన సంబంధాలకూ విఘాతం కలగొచ్చు. శాంతి కాముక దేశంగా మనకున్న ప్రతిష్ట దెబ్బ తినవచ్చు.

విచ్ఛిన్న ఉద్యమ విషాద ఫలితాలు

1980లలో భారత దేశంలో ఖలిస్తానీ ఉగ్రవాదం ప్రమాదకరంగా పెరిగిన సంగతి మర్చిపోలేము. ఈ దేశంలో కన్నా ముందు దాని ఛాయలు కెనడా లోనే ప్రత్యక్షమైనాయి. ఇండియా తర్వాత సిక్కులు అధిక సంఖ్యలో వుండేది కెనడా లోనే. ఆ దేశ జనాభాలో దాదాపు 1.8 శాతం సిక్కులున్నారు. ప్రస్తుత ట్రూడో మంత్రివర్గంలోనే నలుగురు సిక్కులున్నారు. జగ్‌జిత్ సింగ్ చౌహాన్ అనే ఆయన అక్కడ నుంచి విచ్ఛిన్నకర సందేశాలు పంపుతుండేవాడు. నిజానికి ఆ సమయంలో ఈశాన్య భారతంలోనే విచ్ఛిన్న శక్తులకు అమెరికా కూటమి ప్రోద్బలముండేది, నెమ్మదిగా ఆ పన్నాగాలు ఫలించి పంజాబ్ అగ్నిగుండమైంది. దేశమే అల్లాడిపోయింది. వేల మంది ఉగ్రవాదానికి బలికావడం, బింద్రన్‌వాలా స్వర్ణ దేవాలయంలో తిష్ట వేయడంతో ఆపరేషన్ బ్లూ స్టార్, దాని పర్యవసానంగా నాటి ప్రధాని ఇందిరా గాంధీ హత్య వంటి తీవ్ర పరిణామాలు చూశాము. పంజాబ్ ముఖ్యమంత్రి దర్బారా సింగ్ కూడా ఉగ్రవాదులకు బలైపోయారు. తల్వీందర్ సింగ్ పర్మార్ అనే ఉగ్రవాదిని అప్పగించాలని ఇండియా ఎంత కోరినా కెనడా పెడచెవిని పెట్టింది. 1985లో కనిష్క విమానం పేల్చి వేసి 329 మంది మృతికి కారణమైన కుట్రదారుడుగా అతని పేరు బయిటకు వచ్చింది. ఉత్తరోత్తరా పంజాబ్‌లో పరిస్థితి కొంత అదుపులోకి వచ్చినా విదేశీ నేలపైన మాత్రం అవి ఏదో రూపంలో కొనసాగుతూనే వున్నాయి. ఈ నలభై ఏళ్లలో ప్రపంచం చాలా ఒడిదుడుకులు చూసింది. మితవాద శక్తులు అభివృద్ధి నిరోధక ధోరణులు ప్రాబల్యం పెంచుకున్నాయి. నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో దేశంలోనూ హిందూత్వ పేరిట మతతత్వ ధోరణులు ప్రబలుతున్న పరిస్థితి. ఈ దేశంలోనే హిందూ రాష్ట్రమంటుంటే మేం ఎందుకు ఖలిస్తాన్ అడగొద్దని కెనడాలో ఈ శక్తులు మళ్లీ తలెత్తడం వాస్తవమే. నిజానికి ఆ దేశంలోనే గాక పైన చెప్పిన అయిదు దేశాల్లో కూడా రకరకాలైన భారత వ్యతిరేక శక్తులు గతంలో వలెనే ఇప్పుడు కూడా ప్రచారాలు, కార్యకాలాపాలు సాగిస్తుంటే ఆ దేశాల పాలకులు యథేచ్ఛగా సాగనిస్తున్నారు. మరోవైపున దేశంలో మత రాజకీయాలకు తోడు మోడీ భజన పెంచుకోవడానికి హిందూత్వ ముద్రతో విదేశాల్లోనూ ప్రచారాలు చేసిన నేపథ్యం బిజెపిది. టెర్రరిజంపై పోరాటం పేరిట అమెరికాకు ఉపగ్రహంగా మారింది. వైట్‌హౌస్‌లో దీపావళి చేశారని, యోగా దినోత్సవం ఐరాస నిర్వహించిందనీ అన్నిటినీ ఆ దిశలోనే చూపించే ప్రయత్నం పెద్ద ఎత్తున జరిగింది. అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ వున్నప్పుడు ఇది పరాకాష్టకు చేరడం చూశాం. ఇలా మోడీ సర్కారును తమతో తిప్పుకుంటూనే పాశ్చాత్య దేశాలు అక్కడున్న వివిధ రకాల విచ్ఛిన్న శక్తులను స్వప్రయోజనాలకు ఉపయోగించాయి. ఎందుకంటే వర్ధమాన దేశాలు సుస్థిరంగా వుండటం వాటి ప్రయోజనాలకే విరుద్ధం.

కెనడాలో ఉగ్రవాద కార్యకలపాలు

జి-7 ఆర్థిక కూటమిలో కెనడా ఒక కీలక భాగస్వామ్య దేశం. అమెరికాలా ప్రత్యక్షంగా ప్రపంచ రాజకీయాలలో ముఖ్య పాత్రలో కనిపించకపోయినా పెట్టుబడిదారీ కూటమిలో దానికి బలమైన స్థానమే వుంది. ఇండియాతో వ్యాపార సంబంధాలు పాటించే దేశాలలో కెనడాది పదో స్థానం. దేశంలో పెట్టుబడులు పెట్టిన విదేశాలలో 4500 కోట్ల డాలర్లతో దానికి నాలుగో స్థానం. భారతీయులు కెనడాలో పెద్ద సంఖ్యలోనే వున్నారు. సిక్కులు ప్రధానంగా వున్నా మళయాలీలు, తెలుగువారు కూడా తక్కువ కాదు. ఆ దేశ రాజకీయ ఫలితాలను కూడా వీరు ప్రభావితం చేయగలరు. బిజెపి గద్దెక్కిన తర్వాతనే వారు మళ్లీ సిక్కులకు స్వంత దేశంగా ఖలిస్తాన్ కావాలనే పాట ఎత్తుకున్నారు. అంతటితో ఆగక అక్కడున్న హిందువులు కెనడా వదలిపోవాలని బెదిరించడం ప్రారంభించారు. అమెరికా లోని ఖలిస్తానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నున్ ఇందుకు నాయకత్వం వహించాడు. అమెరికా, కెనడా ఇరు దేశాల పౌరసత్వం గల పన్నున్ వాస్తవానికి సిఐఎ ఏజంటనే సందేహాలున్నాయి. పంజాబ్ లోని అతని ఆస్తులను ప్రభుత్వం స్వాధీనపర్చుకుంది. ఖలిస్తానీల చర్యల వల్ల పెరుగుతున్న ఉద్రిక్తతలను అదుపు చేయాలనీ, ఆ శక్తులకు అవకాశమివ్వవద్దనీ ఎంత కోరినా కెనడా అలసత్వమే ప్రదర్శించింది. ముఖ్యంగా నిజ్జర్ నాయకత్వంలోని 'ఖలిస్తాన్ టైగర్ ఫోర్స్' అనే సంస్థ అనేక ఉగ్రవాద చర్యలకు పాల్పడింది. తనను అప్పగించాలని ఇండియా ఎప్పటినుంచో కోరుతూ వచ్చింది. కెనడా ప్రభుత్వానికి ఆధారాలు సమర్పించింది. అయినా ప్రయోజనం లేకపోగా వారికి వత్తాసు లభించింది. ఈ నేపథ్యంలోనే మొన్న జులైలో వాంకోవర్ సమీపంలో సర్రే అనే చోట గల గురుద్వారా దగ్గర నిజ్జర్ హత్యకు గురైనాడు. దీనిపై దర్యాప్తు జరిపి దోషులను శిక్షించడం మానేసి కెనడా ఇందులో భారత దేశ హస్తం వుందని ఆరోపణలు చేస్తున్నది. రహస్య గూఢచారి సంస్థ 'రా' ఏజంట్లు పాల్గొన్నారని అంటోంది. ఇందుకు సంబంధించిన ఆధారాలు జి-20 సందర్భంలో ప్రధాని మోడీకి అప్పగించినా ఫలితం లేదని ఆరోపిస్తున్నది. మరోవైపున భారత్ విదేశాలలో చొరబడి హత్యలు చేయించే పద్ధతి తమకు లేదని ఖండించింది. కెనడా ప్రధాని ట్రూడో చెబుతున్నది తమ దేశ విధానంతో పొసగదని విదేశాంగ మంత్రి జైశంకర్ తాజాగా అమెరికాలో వివరించారు. సరైన సాక్ష్యాధారాలు అందిస్తే పరిశీలిస్తామన్నారు. కాని కెనడా చెప్పే విషయం సీరియస్‌గా తీసుకోవాలని అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ కూడా గట్టిగా కోరారు. ఇంత బాధ్యతాయుతంగా ఫిర్యాదు చేస్తుంటే ఆ స్థాయిలో స్పందన వుండాలని అమెరికా అంటుంది. 28వ తేదీన జైశంకర్ బ్లింకెన్‌తో చర్చలు జరిపారు కూడా. 1980ల నుంచి కెనడా ఖలిస్తానీ వాదుల కార్యకలాపాలకు స్థానం కల్పిస్తున్నదని ఆయన మరోసారి ఆరోపించారు, నేరపూరిత శక్తులు, మానవ రవాణా, విచ్ఛిన్న ముఠాల కలయికగా కెనడా మారిపోయిందని విమర్శించారు. ఆఖరుకు భారత రాయబార వర్గాలకు కూడా కెనడాలో రక్షణ లేకుండా పోయిందన్నారు. మొత్తంపైన కెనడా ఫిర్యాదును భారతదేశం పూర్తిగా తోసిపుచ్చడమేగాక ప్రత్యారోపణలు చేస్తున్నదన్నమాట. ఆ విధంగా ఇరు దేశాల సంబంధాలు వేగంగా దిగజారాయి.

> **వచ్చే ఎన్నికల రాజకీయాలలో మోడీ తలమునకలవుతున్నట్టే ట్రూడో మరింత తీవ్ర సవాళ్లు ఎదుర్కొంటున్నారు. లిబరల్ పార్టీ నాయకుడైన ట్రూడో అసంతృప్తికి ఎదురీదుతున్నారు. తను అధికారంలో కొనసాగాలంటే ఖలిస్తానీ అనుకూలమైన 'న్యూ డెమోక్రటిక్ పార్టీ' మద్దతు తప్పనిసరి. ఖలిస్తానీ మద్దతుదారులను బుజ్జగించడానికి ఒక దారి మళ్లింపు ఎత్తుగడ అవసరమైందంటున్నారు. ఏదో విధంగా పట్టు చూపించుకోకపోతే తనను తప్పించి మరొకరిని ప్రధాని అభ్యర్థిని చేస్తారనేది ఆయన భయం. అందుకే భారత్‌తో సంబంధాలు దెబ్బ తింటాయని తెలిసీ ఈ రాజకీయ నాటకం నడిపిస్తున్నారని విమర్శకుల మాట.**

అంతర్గత రాజకీయ కోణాలు

జి-20 సమావేశాల సందర్భంలోనూ మోడీ, ట్రూడో పది నిముషాలు మాత్రమే అది కూడా ఏదో వేరే సందర్భంలో మాట్లాడుకున్నారు. మరోవంక 14 దేశాలతో ద్వైపాక్షిక చర్చలు జరిపిన మోడీ ఆయనను కలవలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఆ వెంటనే కెనడా భారత రాయబార కార్యాలయంలో ఒకరిని బహిష్కరించడం, ఢిల్లీలో కెనడా రాయబార సిబ్బందిని వెనక్కు పంపడం వెంటవెంటనే జరిగిపోయాయి. వాణిజ్య చర్చలను కూడా కెనడా నిలిపేసింది. ఇక ఇండియా కెనడా వారికి వీసాలను ఆపేసింది. ఐరాస వేదికపై కెనడా ధోరణిని ఖండిస్తూ మంత్రి జైశంకర్ ఉగ్రవాదంపై పోరాటం తమ ఇష్టాలను బట్టి మారిపోకూడదని అంటే ఇతర దేశాల్లో తల దూర్చే ధోరణి ప్రజాస్వామ్యం కాదని ఆ దేశం ఎదురు ఆరోపించింది. ఈ ఊపులోనే చైనాతో కెనడాకు నిగూఢ సంబంధాలు వున్నాయనే ఆరోపణ కూడా భారత వైఖరికి కారణమంటున్నారు. ఈ విధంగా కెనడాకు గట్టి పాఠం నేర్పాలనే మోడీ వైఖరి సరైందని కొందరు కీర్తిస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి మరో పుల్వామాలా మరో సర్జికల్ స్ట్రయిక్‌గా దీన్ని ఉపయోగిస్తున్నారా అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. ఇదే సమయంలో కెనడాకు మద్దతుగా పాకిస్తాన్ మాట్లాడటం కూడా ఈ శక్తులకు ఊతమిస్తున్నది.

మొత్తంపైన అనేక కోణాల్లో చూసినపుడు ఈ దౌత్య సంఘర్షణ వెనక బలమైన అంతర్జాతీయ కారణాలు కనిపిస్తాయి. వచ్చే ఎన్నికల రాజకీయాలలో మోడీ తలమునకలవుతున్నట్టే ట్రూడో మరింత తీవ్ర సవాళ్లు ఎదుర్కొంటున్నారు. లిబరల్ పార్టీ నాయకుడైన ట్రూడో అసంతృప్తికి ఎదురీదుతున్నారు. తను అధికారంలో కొనసాగాలంటే ఖలిస్తానీ అనుకూలమైన 'న్యూ డెమోక్రటిక్ పార్టీ' మద్దతు తప్పనిసరి. ఖలిస్తానీ మద్దతుదారులను బుజ్జగించడానికి ఒక దారి మళ్లింపు ఎత్తుగడ అవసరమైందంటున్నారు. ఏదో విధంగా పట్టు చూపించుకోకపోతే తనను తప్పించి మరొకరిని ప్రధాని అభ్యర్థిని చేస్తారనేది ఆయన భయం. అందుకే భారత్‌తో సంబంధాలు దెబ్బ తింటాయని తెలిసీ ఈ రాజకీయ నాటకం నడిపిస్తున్నారని విమర్శకుల మాట. తనతో పాటు మిగిలిన నాలుగు దేశాలను కూడా ఆయన ఒత్తిడి చేస్తున్నారట. ఫలితమే అమెరికా కూడా వంత పాడటం. అమెరికాలోనూ ఎన్నికలు రానున్నాయి. ఇండియా ఎన్నికల ముంగిట్లో వుంది. కెనడా ఇచ్చింది దర్యాప్తుకు ఉపయోగపడే అంశం తప్ప ఖచ్చితమైన సాక్ష్యం కాదని, ఇప్పటికీ దర్యాప్తు పూర్తి చేసింది లేదని ఇండియా వాదన. బలం లేకుంటే ఆ దేశం ఇంత దూరం తెస్తుందా అనేది వారిని బలపర్చే దేశాల వాదన, ఏ విధంగా చూసినా ఇప్పుడు సమగ్రమైన దర్యాప్తు చేయడం ఒక్కటే పరిష్కారం. భారతదేశం కూడా అందుకు సహకరించి దౌత్య సంబంధాలు దెబ్బ తినకుండా చూడాలనేది నిపుణుల అభిప్రాయం. ట్రూడో లేదా మోడీ ఎవరి ప్రయోజనాల కోసమైనా ప్రతిష్ట కోసమైనా దీన్ని సాగదీయడం శ్రేయస్కరం కాదు. అలాగే మన విదేశీ మోత, విశ్వగురు భజన కూడా తగ్గించుకుని దేశ ప్రయోజనాలను, శాంతిని కాపాడుకోవడం అవసరం. గతంలో మైన్మార్, శ్రీలంక, నేపాల్, బర్మా వంటి దేశాలతో సంబంధాలలో దూకుడు ఎలాంటి పరిణామాలకు కారణమైందో మర్చిపోతే కష్టం.

★

యు.టి.ఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల వేళ...

సందర్భం

కె.యస్.లక్ష్మణరావు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యు.టి.ఎఫ్) స్వర్ణోత్సవ సంబరాలు అక్టోబరు 1న విజయవాడలో ప్రారంభం కాబోతున్నాయి. 2024 ఆగస్టు 10 వరకు ఈ సంబరాలు కొనసాగుతాయి. 1974 ఆగస్టు 10న కొన్ని చారిత్రక పరిస్థితులలో ఏర్పడిన యు.టి.ఎఫ్ గత 50 ఏళ్లలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోను, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లోను అగ్రగామి ఉపాధ్యాయ సంఘంగా ఎదిగి సమరశీల పోరాటాలు నిర్వహించింది. ఉపాధ్యాయ ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచింది. చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకట స్వామి, మైనేని వెంకటరత్నం, దాచూరి రామిరెడ్డి, సూర్యనారాయణరాజు వంటి వందలాది మంది నాయకుల కృషి, త్యాగాల ఫలితంగా ఉపాధ్యాయ ఉద్యమ ప్రస్థానంలో యు.టి.ఎఫ్ అప్రతిహతంగా కొనసాగుతున్నది. అధ్యయనం -అధ్యాపకం-సామాజిక స్పృహ నినాదాలతో ఉపాధ్యాయులను నిరంతం చైతన్యపరుస్తూ కొనసాగుతున్నది. అందరికీ విద్య, సామాజిక న్యాయం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం మొదలగు లక్ష్యాలతో యు.టి.ఎఫ్ ముందుకి కొనసాగుతున్నది.

ప్రభుత్వ విద్యారంగం

భారత రాజ్యాంగం అందరికి విద్య, అందరికి చదువుకునే అవకాశం కల్పించాలని నిర్దేశించినది. రాజ్యాంగంలో 14 సంవత్సరాలలోపు బాల, బాలికలందరికి ఉచిత, నిర్బంధ విద్య కల్పించాలని చెప్పింది. 24వ నిబంధన బాలకార్మిక వ్యవస్థ ఉండరాదని పేర్కొన్నది. 29వ నిబంధన అల్ప సంఖ్యాక వర్గాలు భాష, లిపి సంస్కృతి, విద్య అభివృద్ధి చేసుకోవడానికి ప్రత్యేక సౌకర్యాలు, సంస్థలు ఉండాలని చెప్పింది. కొఠారి కమిషన్ విద్య ప్రభుత్వ బాధ్యతగా ఉండాలని చెప్పటమేకాక కామన్ స్కూల్ విధానాన్ని సిఫార్సు చేసింది. ఉన్నికృష్ణన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, మోహిన్ జైన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్ణాటక కేసులలో సుప్రీంకోర్టు ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా మార్చాలని చెప్పింది. 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా 21-ఎ నిబంధన రాజ్యాంగ ప్రాథమిక హక్కులలో చేర్చి ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా మార్చారు. దీనిని అమలు చేయడానికి 2009లో జాతీయ విద్యా హక్కు చట్టం రూపొందించగా, 2010 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చింది. రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1950 నుంచి 1990 వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను తమ బాధ్యతగా స్వీకరించాయి. సమాజంలో పేదలు, అణచివేతకు గురైన వర్గాలు చదువుకోవడానికి అవకాశం ఏర్పడింది.

ఆర్థిక సంస్కరణలు - ప్రైవేటీకరణ

1991లో భారతదేశంలో ప్రారంభించిన ఆర్థిక సంస్కర ణలు-సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ ప్రభావం విద్యారంగంపై కూడా పడింది. గత మూడు దశాబ్దాలుగా దేశం ఉన్నత, పాఠశాల విద్యా రంగాలు పెద్ద ఎత్తున ప్రైవేటీకరణ చెందటం ప్రారంభమైంది. విద్యను 'పబ్లిక్ గూడ్'గా కూకుండా 'ప్రైవేట్ గూడ్'గా చూడడం ప్రారంభ మైనది. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యారంగంలో పోకడలు చోటు చేసుకున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో విద్యారంగం లో పెద్దఎత్తున ప్రైవేటీకరణ చోటుచేసుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం పాఠశాల విద్యలో 74 లక్షల మంది పిల్లలు చదువుతుంటే వీరిలో దాదాపు 34 లక్షల మంది ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో చదువుతున్నారు.

ఇంటర్మీడియట్ విద్య 90 శాతం కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లిపోయింది. ఉన్నత విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్‌ఫీల్డ్ యూనివర్శిటీలు, బ్రౌన్‌ఫీల్డ్ యూనివర్శిటీల పేరుతో ప్రేవేట్ యూనివర్శిటీలను స్థాపిస్తున్నారు. ప్రేవేటీకరణ, కార్పొరేటీకరణ వలన విద్యారంగంలో సామాజిక న్యాయం లోపించటమేకాక, తీవ్ర అసమానతలు చోటుచేసుకున్నాయి. విద్యారంగంలో రెండు సమాంతర వ్యవస్థలు ఏర్పడ్డాయి. ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవటానికి యు.టి.ఎఫ్ ఈ స్వర్ణోత్సవాల సందర్భంగా ప్రతిన పూనుతుంది.

> **యు.టి.ఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తామని, సామాజిక దృక్పథం కలిగి ఉంటామని, ఎన్.ఇ.పి-2020ని వ్యతిరేకిస్తామని, సామాజిక న్యాయం కోసం జరిగే ఉద్యమాలు బలపరుస్తామని, ఉపాధ్యాయుల ప్రయోజనాలు కాపాడు కుంటామని, ఒ.పి.ఎస్ పునరుద్ధరణకు కృషి చేస్తామని, అందరికి సమానమైన విద్య, నాణ్యమైన విద్య అందేలా పోరాడతామని ప్రతిన పూనవలసి ఉన్నది.**

ఎన్.ఇ.పి 2020

నరేంద్ర మోడీ ప్రభుత్వం కరోనా తీవ్రంగా ఉన్న సమయంలో రాష్ట్రాలతో ఎటువంటి సంప్రదింపులు లేకుండా జాతీయ విద్యా విధానం-2020 ఏకపక్షంగా ప్రకటించింది. ఈ విద్యావిధానంలో జాతీయ రాజ్యాంగ లక్ష్యాలైన సమాఖ్య విధానం, లౌకిక విధానం, సామాజిక న్యాయం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మొదలగు వాటి గురించి ఎటువంటి ప్రస్తావన చేయలేదు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడం గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. ప్రైవేటు పాఠశాలలకు ఫీజులు నిర్ణయించుకునే స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా విద్యా వ్యాపారానికి ఎన్.ఇ.పి-2020 తెరతీస్తుంది. విద్యారంగంలో నాణ్యత, ఉపాధి కల్పనకు నైపుణ్యాలు పెంచటమే ప్రధాన లక్ష్యాలుగా ఎన్.ఇ.పి-2020 పేర్కొనటం మార్కెట్ విధానాలకు మాత్రమే అనుగుణంగా ఉన్నది. రాజ్యాంగం అమలులోకి వచ్చినపుడు విద్య రాష్ట్ర జాబితాలో ఉండేది. 1976లో ఉమ్మడి జాబితాలోకి మార్చారు. రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోలేదు. నిశితంగా పరిశీలిస్తే ఎన్.ఇ.పి-2020లో అంతర్లీనంగా కేంద్రీకరణ, వ్యాపారీకరణ, కాషాయీకరణ కనిపిస్తాయి. ఈ జాతీయ విద్యావిధానం జాతి ప్రయోజనాలకు, పేదల ప్రయోజనాలకు, సామాజిక న్యాయానికి వ్యతిరేకం. జాతీయ విద్యా విధానం-2020కి వ్యతిరేకంగా యు.టి.ఎఫ్ తన పోరాటాన్ని కొనసాగిస్తుంది.

ఒ.పి.యస్ పునరుద్ధరించాలి

అనేక పోరాటాల ఫలితంగా, సుప్రీంకోర్టు డి.ఎస్.నకరా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ఇచ్చిన తీర్పు ఫలితంగా 1980వ దశకంలో పాత పెన్షన్ విధానం (ఒ.పి.యస్) ఉద్యోగులు, ఉపాధ్యాయులు పొందారు. పాత పెన్షన్ విధానం పదవీ విరమణ చేసిన వారికి సామాజిక భద్రతగా ఉపయోగపడుతున్నది. కానీ ఆర్థిక సంస్కరణలు, ప్రపంచ బ్యాంకు విధానాలలో భాగంగా 2004 జనవరి 1 నుంచి కేంద్ర ప్రభుత్వం జాతీయ పెన్షన్ విధానం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లో 2004 సెప్టెంబర్ 1 నుంచి సి.పి.యస్ పేరుతో నూతన పెన్షన్ విధానం అమలులోకి వచ్చింది. ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 3 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు సి.పి.యస్ పరిధిలో ఉన్నారు. సి.పి.యస్ రద్దు చేయాలని, ఒ.పి.యస్ పునరుద్ధరించాలని సంఘాలు ప్రత్యేకించి యు.టి.ఎఫ్ అనేక పోరాటాలు చేసింది. ఒకవైపు రాజస్థాన్, పంజాబ్, చత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్ మొదలగు రాష్ట్రాలలో సి.పి.యస్ రద్దు చేయగా ఆంధ్రప్రదేశ్‌లో వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సి.పి.యస్ స్థానంలో జి.పి.యస్ అనే నూతన విధానం అమలులోకి తెచ్చింది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వాగ్దానాన్ని విస్మరించింది. ఉద్యోగులు, ఉపాధ్యాయులు జి.పి.యస్‌కు వ్యతిరేకంగా ఉన్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఒ.పి.యస్) పునరుద్ధరణ కోసం జరిగే పోరాటంలో యు.టి.ఎఫ్ ముందు భాగాన నడుస్తుంది.

ఉపాధ్యాయుల ప్రయోజనాలు

యు.టి.ఎఫ్ 1974 ఆగస్టు 10న ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు సమరశీల పోరాటాలు కొనసాగించి ఉపాధ్యాయులకు అనేక ప్రయోజనాలు సాధించి పెట్టినది. రీ గ్రూపింగ్ స్కిల్స్, పాత పెన్షన్ విధానం, ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ విధానం, డీఎస్సీ పరీక్ష ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, అప్రంటిస్ విధానం రద్దు, సోషల్ ఇంక్రిమెంట్లు...మొదలగునవి యు.టి.ఎఫ్ కొనసాగించిన ఉద్యమాల ద్వారానే సాధ్యమయ్యాయి. 2009లో ఒకేసారి 40 వేల మంది ప్రమోషన్లు పొందటం యు.టి.ఎఫ్ ద్వారానే సాధ్యమైంది. 2007లో శాసనమండలిని పునరుద్ధరించిన తరువాత జరిగిన శాసన మండలి ఎన్నికలలో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ స్థానాలలో 7 స్థానాలు యు.టి.ఎఫ్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందటం యు.టి.ఎఫ్‌కు ఉపాధ్యాయులలో ఉన్న అభిమానానికి నిదర్శనం. రాష్ట్రం విడిపోయిన తరువాత కూడా పి.డి.ఎఫ్ ఎమ్మెల్సీలుగా 2003 మార్చి వరకు ఐదుగురు కొనసాగటం యు.టి.ఎఫ్ పొందిన ఆదరణకు నిదర్శనం. ఉపాధ్యాయుల సంక్షేమం, ప్రయోజనాలే పరమావధిగా యు.టి.ఎఫ్ రాజీలేని పోరాటాలు కొనసాగించింది. మున్సిపల్, ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలతోపాటు గురుకుల పాఠశాలలు, కస్తూరిబా విద్యాలయాలు, మోడల్ స్కూల్స్ మొదలగు పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయుల కోసం అనేక పోరాటాలు, ప్రాతినిధ్యాలు చేసింది.

ఆంధ్రప్రదేశ్ పరిణామాలు

ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాల విద్యారంగంలో పెద్దఎత్తున ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ జరిగింది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా విద్యారంగంలో ప్రపంచ బ్యాంక్ సంస్కరణలు అమలు చేస్తున్నాయి. ప్రస్తుత వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కొన్ని మౌలిక వసతులు కల్పించినప్పటికీ, ప్రైవేటీకరణ విధానాలకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్నారు. జీవో నెం.117 ద్వారా రేషనలైజేషన్ విధానాలు అవలంబిస్తూ ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గిస్తున్నారు. 3,4,5 తరగతులను హైస్కూళ్లకు తరలించటం వలన అనేక మంది పేదపిల్లలు 'డ్రాపౌట్' అయ్యే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గుతున్నది. ఉపాధ్యాయులకు ప్రభుత్వం తగు ప్రాధాన్యత ఇవ్వకుండా, టెక్నాలజీని పెంచే విధానాలు అనుసరిస్తున్నది. యునెస్కో ఇటీవల ప్రచురించిన నివేదికలో 'టెక్నాలజీ ఉపాధ్యాయుడికి ప్రత్యామ్నాయం కాద'ని స్పష్టంగా చెప్పింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో చర్చించటం మానివేసి నిరసన తెలిపే హక్కును అణచివేస్తున్నది.

యు.టి.ఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తామని, సామాజిక దృక్పథం కలిగి ఉంటామని, ఎన్.ఇ.పి-2020ని వ్యతిరేకిస్తామని, సామాజిక న్యాయం కోసం జరిగే ఉద్యమాలు బలపరుస్తామని, ఉపాధ్యాయుల ప్రయోజనాలు కాపాడు కుంటామని, ఒ.పి.ఎస్ పునరుద్ధరణకు కృషి చేస్తామని, అందరికి సమానమైన విద్య, నాణ్యమైన విద్య అందేలా పోరాడతామని ప్రతిన పూనవలసి ఉన్నది.

/వ్యాసకర్త శాసన మండలి సభ్యులు,

సెల్ : 8309965083 /

ఐక్యంగా పోరాడాల్సిన సమయమిది

- ఇండియా ఫోరమ్‌కు పలు చిన్న పార్టీలు, ఉద్యమవేదికలు, ప్రజా సంఘాల మద్దతు
- 'జీతేగా ఇండియా' సదస్సులో నిర్ణయం
- దేశవ్యాప్తంగా 2 నుంచి 1.25 లక్షల మంది వలంటీర్ల ప్రచారం

'జీతేగా ఇండియా' సదస్సులో అభివాదం చేస్తున్న నేతలు

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు ప్రతిపక్షాల ఇండియా ఫోరమ్‌కు మద్దతిస్తామని చిన్న పార్టీలు, ప్రజా ఉద్యమ వేదికలు, ప్రజా సంఘాల వేదిక ప్రకటించాయి. 'జీతేగా ఇండియా - బనేగా ఇండియా' పేరుతో దేశవ్యాప్తంగా 1.25 లక్షల మంది వలంటీర్లు ప్రచారం చేయనున్నారు. ఈ ప్రచార కార్యక్రమం అక్టోబర్ 2న వార్ధాలోని సేవాగ్రామ్, ఇతర ప్రదేశాల్లో ప్రారంభమవుతుంది. భారత్ జోడో అభియాన్, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ కమ్యూనిస్టులు, డెమొక్రటిక్ సోషలిస్టులతో రూపొందించబడిన 'జీతేగా ఇండియా' వేదిక ప్రతిపక్షాల ఇండియా ఫోరమ్‌కు మద్దతు తెలిపింది. ఈ వేదిక ప్రతిపక్ష కూటమి నుంచి సీట్లు కోరలేదు. ఇండియా కూటమికి బిజెపికి మధ్య ఓట్ల వ్యత్యాసం తక్కువ ఉన్న 125-150 సీట్లను ఈ వేదిక గుర్తిస్తుందని పేర్కొంది. వేదిక గుర్తించిన స్థానాల్లో ఇండియా ఫోరమ్ పార్టీలు, బిజెపి సులభంగా గెలిచే స్థానాలు ఉండవు.

'జీతేగా ఇండియా'- ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం పేరుతో ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్‌లో జరిగిన జాతీయ సదస్సులో ఈ మేరకు నిర్ణయించారు. దీనికి 18 చిన్న ప్రతిపక్ష పార్టీలు, 20 రాష్ట్రాల నుంచి 50 మందికి పైగా ప్రజా ఉద్యమాల సంఘాలు, పౌర సమాజ సంస్థల నుంచి దాదాపు 500 మంది ప్రతినిధులు హాజరయ్యారు. రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలలో బిజెపి, దాని మిత్రపక్షాల (బహిరంగ, రహస్య)ను ఓడించడమే లక్ష్యంగా తీర్మానం ఆమోదించారు.

ఈ జాతీయ సదస్సులో సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్, ఎస్‌పి నేత జావేద్ అలీ ఖాన్, ఆర్‌ఎల్‌డి నేత త్రిలోక్ త్యాగి తదితర నేతలు ప్రసంగించారు. సిపిఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడుతూ ఐక్య పోరాటమే బిజెపి ఓటమికి దారితీస్తుందని ఉద్ఘాటించారు. భారతదేశాన్ని రక్షించాలంటే, బిజెపిని సాగనంపాలన్నది ప్రతి దేశభక్తుడి లక్ష్యం కావాలని అన్నారు. "ఇండియా గెలుస్తుంది. మనమందరం మన ప్రయత్నం చేస్తేనే అది గెలుస్తుంది. దేశం పునాదులపై దాడి జరుగుతోంది. దేశ మూల స్తంభాలపై లెక్కలేనన్ని దాడులు జరిగాయి. దేశంలో 28 పార్టీలు భారత దేశాన్ని రక్షించడం, ఉత్తమ రేపటికి భరోసా ఇవ్వడమనే లక్ష్యాలను కలిగి ఉన్నాయి" అని అన్నారు.

ఎస్‌పి నేత జావేద్ అలీ ఖాన్ మాట్లాడుతూ 'బిజెపి దాదాపు జాతీయవాదాన్ని, దేశభక్తిని కూడా గుత్తాధిపత్యం చేసింది. ఈ తప్పుడు గుత్తాధిపత్యాన్ని అధిగమించి వారికి తమ స్థానాన్ని చూపించడమే మన కర్తవ్యం. బిజెపికి వ్యతిరేకంగా మనం ఒక్కటైతే విజయం సాధించగలం' అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, మన భవిష్యత్తుకు ముప్పు పొంచి ఉందని, ఆర్‌ఎస్‌ఎస్‌కు ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ విమర్శించారు.

సదస్సులో చర్చలను వివరిస్తూ సామాజిక కార్యకర్త యోగేంద్ర యాదవ్ ఎన్నికల్లో ఇండియా ఫోరమ్ విజయ సాధనకు కృషిచేయాలని తాము నిర్ణయించుకున్నామని అన్నారు. 'మేము వలంటీర్లను రిక్రూట్ చేస్తాము. శిక్షణ ఇస్తాము. పర్యవేక్షిస్తాము. డిసెంబరు నాటికి వలంటీర్లను ఏర్పాటు చేస్తాం' అని చెప్పారు. కమ్యూనిస్ట్ మార్క్సిస్ట్ పార్టీ (సిఎంపి) నాయకుడు సిపి జాన్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య ధర్మాలను ధ్వంసం చేసిన శక్తులపై పోరాడాల్సిన సమయం ఇదేనని తీర్మానం స్పష్టం చేసిందన్నారు.

పంజాబ్‌లో రైతుల ఉద్యమం

- రైలు-రోడ్డు మార్గాల దిగ్బంధనం

పంజాబ్ : పంజాబ్‌లో అన్నదాతల ఉద్యమం కొనసాగుతోంది. ఇటీవల సంభవించిన వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన తమకు రూ.50 వేల ఆర్థిక ప్యాకేజీని కేంద్రం ప్రకటించాలని, కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ కల్పించాలని, రుణాలను రద్దు చేయాలని కోరుతూ గురువారం నుంచి రైతులు పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తున్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు పంటకు మద్దతు ధర నిర్ణయించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతులు, వ్యవసాయ కూలీలకు రుణమాఫీ చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. మూడు కేంద్ర వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో పాల్గొని ప్రాణాలు కోల్పోయిన ప్రతి రైతు కుటుంబానికీ నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

17 చోట్ల రైల్వే, రహదారుల దిగ్బంధనం

పంజాబ్ అంతటా రైల్వే ట్రాక్‌లు, రహదారులను దిగ్బంధించారు. చండీగఢ్-అంబలా-ఢిల్లీ జాతీయ రహదారిని రైతులు దిగ్బంధించారు. అమృత్‌సర్-ఢిల్లీ మార్గంలో దేవిదాస్‌పురా స్టేషన్, హొషియార్‌పూర్ స్టేషన్‌తో సహా పలు చోట్ల రైళ్లను దిగ్బంధించారు. పంజాబ్‌లోని మోగా, హొషియార్‌పూర్, గురుదాస్‌పూర్, జలంధర్, తరణ్ తరణ్, సంగ్రూర్, పాటియాలా, ఫిరోజ్‌పూర్, భటిండా మరియు అమత్‌సర్‌తో సహా 17 చోట్ల దిగ్బంధనాన్ని పాటించినట్లు రైతుల నాయకత్వం తెలిపింది.

పలు రైళ్లు రద్దు...

రైతుల నిరసనల నేపథ్యంలో... 150 ప్యాసింజర్, 90 మెయిల్ సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే శాఖ శనివారం ప్రకటించింది. అనేక ఇతర రైళ్లు కూడా ఆలస్యంగా నడుస్తున్నాయి. కొన్నింటిని ఇతర మార్గాల్లో మళ్లించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు
నిట్ నం.281 టూ 285/టిఓ/2023-24, తేది: 26.09.2023
కృష్ణాజిల్లాలో వివిధ గ్రాంట్ల క్రింద అంచనా విలువ: రూ.89.50 లక్షలతో 5 పనుల కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ క్రింద ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానింపబడ్డాయి. బిడ్ డౌన్లోడ్ ప్రారంభ తేది: 03.10.2023, తదుపరి వివరాలకు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా.,www.tender.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్ నం.9866062101.
సం/-కార్యనిర్వాహక ఇంజనీరు, పిఆర్ఐ డివిజన్, మచిలీపట్నం
DIPRNo.11084/CL/ADVT/1/1/2021-22

అధికారంలోకి వస్తే కులగణన

- ఎంపీ ప్రచారంలో రాహుల్ గాంధీ..

భోపాల్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కులగణన నిర్వహిస్తామని ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని షాజాపూర్‌లో శనివారం జరిగిన 'జన్ ఆక్రోశ్' ర్యాలీలో ఆయన మాట్లాడారు. ఇది రెండు సిద్ధాంతాల మధ్య పోరాటమని, ఒక వైపు మహాత్మా గాంధీ ఉంటే మరో వైపు గాడ్సే ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ సోదరభావం పెంచితే, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్నాయని ఆయన విమర్శించారు. బిజెపి ఎక్కడికెళ్లినా ద్వేషాన్ని వ్యాప్తి చేస్తుందని, మధ్యప్రదేశ్ యువత, రైతులు బిజెపిని అసహ్యించుకుంటున్నారని చెప్పారు. ప్రజలకు వారు ఏం చేశారు, ప్రజల నుంచి వారు అదే పొందుతారు అని రాహుల్ గాంధీ అన్నారు. భారత్ జోడో యాత్ర చేస్తున్న సమయంలో మధ్యప్రదేశ్‌కి చెందిన రైతులు తనను కలిశారని, వారు నాతో చాలా చెప్పారని, ఈ రాష్ట్రంలో బిజెపి చేసిన అవినీతి దేశంలో ఎక్కడా జరగలేదని రాహుల్ ఆరోపించారు. రైతులు పండించిన పంటకు సరైన ధర లభించట్లేదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన నిర్వహిస్తామని తెలిపారు.

ఈ ఏడాది సాధారణ వర్షపాతం !

- ఎల్‌నినో ప్రభావాన్ని తుడిచిపెట్టిన సానుకూల అంశాలు
- ఐఎండి వెల్లడి

న్యూఢిల్లీ : నాలుగు మాసాల వర్షాకాలం ముగిసింది. భారత్‌లో దీర్ఘకాల సగటైన 868.6 మిల్లీమీటర్లుగా వుండగా, ఈ ఏడాది సాధారణ వర్షపాతం 820 మిల్లీమీటర్లుగా నమోదైంది. ఎల్‌నినో పరిస్థితులు తలెత్తే ప్రమాదం వుందని తొలుత అంచనా వేసినా, కొన్ని సానుకూల అంశాలతో అది తుడిచిపెట్టుకుపోయిందని భారత వాతావరణ శాఖ శనివారం తెలిపింది.

దీర్ఘకాల సగటులో 94 నుండి 106శాతం వర్షపాతాన్ని సాధారణమైనదిగా పరిగణిస్తారు. రుతుపవనాల సమయంలో దేశవ్యాప్తంగా సాధారణ సంచిత (క్యుములేటివ్) వర్షపాతం అంటే ప్రాదేశిక, తాత్కాలిక వర్షపాతం కాదు.

వివిధ ప్రాకృతిక కారణాల వల్ల తలెత్తే అంతర్లీన ఒడిదుడుకులు, మార్పులనేవి భారతీయ రుతుపవనాల్లో సర్వసాధారణంగా వుంటాయి. దీన్నే ప్రకృతి వైవిధ్యత అంటారు. వాతావరణ మార్పులు వర్షపాతాన్ని మరింత వైవిధ్యంగా తయారుచేస్తున్నాయని పరిశోధనల్లో వెల్లడైంది. వైవిధ్యత పెరిగిన కొద్దీ మరింత తీవ్రమైన వాతావరణ పరిస్థితులు, పొడి వాతావరణం నెలకొంటాయి.

కొన్ని సానుకూల అంశాలు ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనడంతో 2023 వర్షాకాలంలో మొత్తంగా 94.4శాతం వర్షపాతం నమోదైందని ఐఎండి డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర శనివారం పత్రికా సమావేశంలో తెలిపారు. 73శాతం ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా, 18శాతం ప్రాంతాల్లో అరకొరగా వర్షపాతం నమోదైందని చెప్పారు. వాయవ్య భారతంలో దీర్ఘకాల సగటు 587.6మి.మీ వుండగా, 593మి.మీ నమోదైంది. ఇక వర్షాలపైనే ప్రధానంగా వ్యవసాయం ఆధారపడే మధ్య భారతంలో సాధారణం 978మి.మీ కాగా, 981మి.మీ వర్షపాతం నమోదైంది. ఇక దక్షిణ ద్వీపకల్పంలో 8శాతం లోటు వర్షపాతం నమోదైంది.

కన్నడ రచయితలకు బెదిరింపు లేఖలు

- నిందితుడి అరెస్టు

బెంగళూరు : కర్ణాటకలోని పలువురు రచయితలను హత్య చేస్తానంటూ గతేడాది ఏప్రిల్ నుంచి బెదిరింపు లేఖలు రాస్తున్న వ్యక్తిని ఎట్టకేలకు శనివారం పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవలే ఈ కేసు దర్యాప్తు చేపట్టిన సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ (సిసిబి) అధికారులు శివాజి రావు జాదవ్ (41)ను దావణగెరెలో అరెస్టు చేశారు. దావణగెరె జిల్లా హిందుత్వ సంస్థకు కో కన్వీనర్‌గా జాదవ్ వున్నాడు. 8వ తరగతి మధ్యలో ఆపేసిన జాదవ్ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తున్నాడు. గతంలో జాదవ్‌పై రెండు కేసులు నమోదయ్యాయి. అతని తండ్రి దావణగెరె నగర మున్సిపల్ కార్పొరేషన్‌లో గ్రూపు డి ఉద్యోగి. రచయితలందరికీ జాదవ్ బెదిరింపు లేఖలు రాశాడని బెంగళూరు నగర పోలీసు కమిషనర్ బి.దయానంద తెలిపారు. నాలుగు జిల్లాలవ్యాప్తంగా అనేక పోస్టు బాక్స్‌ల దగ్గర పెట్టిన సిసి టివి నిఘా ద్వారా నిందితుడిని గుర్తించారు. అరెస్టు చేసి 13 రోజుల పాటు పోలీసు కస్టడీకి పంపారు. రచయితలను హత్య చేస్తానని బెదిరిస్తూ లేఖలు రాసేవాడని కమిషన్ తెలిపారు. అన్ని లేఖలపై ఒకే చేతిరాత వుందని గుర్తించామని, కింద సహిష్ణు హిందూ అని సంతకం చేసేవాడని చెప్పారు. మొత్తంగా 61మంది రచయితలకు బెదిరింపు లేఖలు రాశాడు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
కన్నావారితోట బ్రాంచి : 96-1-95 మెయిన్ రోడ్డు, నగరంపాలెం, కన్నావారితోట, గుంటూరు, -522004

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : 1) శ్రీ రామిశెట్టి శ్రీనివాసరావు, తండ్రి : రామిశెట్టి జనార్ధనరావు, డోర్ నెం. 08-12-02, కొండలరావుపేట, నర్సరావుపేట, గుంటూరు జిల్లా - 522601. 2) శ్రీ రామిశెట్టి సుబ్బారావు, తండ్రి : రామిశెట్టి జనార్ధనరావు, డోర్ నెం. 08-12-02, కొండలరావుపేట, నర్సరావుపేట, గుంటూరు జిల్లా - 522601.

నేచర్ ఆఫ్ లిమిట్	లిమిట్స్	సమయం	ది. 04-09-2023 నాటికి బకాయి మొత్తము (రూ.)
HLGEN 024230100077197	Rs. 20,00,000/-	20-03-2013 నుండి ఈ రోజు వరకు	రూ. 16,45,535/- + వడ్డీ & ఇతర ఖర్చులతో

ప్రాథమిక హామీ : నర్సరావు పేట మున్సిపల్ లిమిట్స్ ఏరియా, ప్రకాశ్ నగర్, కంభంపాలెం, పాత వార్డు నెం. 4, కొత్త వార్డు నెం. 12, టి.ఎస్.నెం. 1521, 1522/1, 1522 వద్ద ఎకరా 2.22 సెంట్లు మరియు డి.నెం. 322/డి, 323/బిఎ, 322/ఎ వద్ద ఎకరా 8.49 సెంట్ల స్థలము దానికి చెందిన డోర్ నెం. 12-22-2/21, 12-22-3, 12-22-3/2, 12-3-51, పాత మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 815, కొత్త మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 1024010025, హద్దులు : తూర్పు : శారదాంబ థియేటర్ ఆస్తి మరియు మిరియాల వెంకటేశ్వర్లు గారి కుమారుల ఆస్తి, దక్షిణం : 40 అ॥ వెడల్పు మున్సిపల్ బజారు, పడమర : మున్సిపల్ రోడ్డు, ఉత్తరం : దావల శవమ్మ మరియు ఇతరుల ఆస్తి, మరలా తూర్పు : సాయి సుధ కన్‌స్ట్రక్షన్‌కి చెందిన బఫర్ జోన్, మరలా ఉత్తరం : సాయి సుధ కన్‌స్ట్రక్షన్‌కి చెందిన బఫర్ జోన్, శ్రీ రామిశెట్టి శ్రీనివాసరావు కి గారికి చెందిన స్థలము అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 48.08 చ॥గ॥లు లేదా 40.38 చ॥మీ॥ల స్థలము అందలి 2 చ॥గ॥లు స్థలము కార్ పార్కింగ్ "సిరి ఎస్టేట్స్" అపార్ట్‌మెంట్ నందు ప్లింత్ ఏరియా 1160.98 చ॥అ॥లు (అసలు ప్లాట్‌కి ప్లింత్ ఏరియా), 1525.00 చ॥అ॥లు (డాక్యుమెంట్స్ ప్రకారం ప్లాట్‌కి కామన్ ఏరియా) తో ఫస్ట్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. 206. ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు : గ్రౌండ్‌కి ఓపెన్ ఏరియా (అపార్ట్‌మెంట్‌కి శూన్యాకాశము), దక్షిణం : గ్రౌండ్‌కి ఓపెన్ ఏరియా (అపార్ట్‌మెంట్‌కి శూన్యాకాశము - 40 అ॥ రోడ్డు), పడమర : ఈ ఫ్లాట్‌కి & ఫ్లాట్ నెం. 205కి శూన్యాకాశము, ఉత్తరం : కామన్ కారిడార్ (ఈ ఫ్లాట్ 206కి మరియు ఫ్లాట్ నెం. 207కి)

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు HLGEN లోన్ క్రింద మా కన్నావారితోట బ్రాంచి వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ ఖాతాను ది. 04-09-2023 న నిరర్థక ఆస్తిగా (NPA) వర్గీకరించ బడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.
తేది : 15-09-2023 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎన్‌కౌంటర్లన్నీ పోలీసు ఆత్మరక్షణ చర్యలే !

- సుప్రీంలో యుపి సర్కార్ అడ్డగోలు సమర్థన

న్యూఢిల్లీ : పోలీసు ఎన్‌కౌంటర్లన్నీ ఆత్మరక్షణ చర్యలేనని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వ్యాఖ్యానించింది. ప్రపంచవ్యాప్తంగా యుపిలో ఎన్‌కౌంటర్లపై మానవ హక్కుల సంఘాలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా విమర్శిస్తున్నా యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం అడ్డగోలుగా సమర్థించుకుంది. వీటిపై సక్రమంగా, నిష్పాక్షికంగా దర్యాప్తు జరుగుతుందని పేర్కొంది. పోలీసుల చర్య విచారణకు సంబంధించి 286 పేజీల నివేదికను రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు అందజేసింది. "నిందితులు మరణించిన ఘటనల్లో పోలీసుల ఆత్మరక్షణ చర్యలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తాం. 2017 నుంచి చోటు చేసుకున్న పోలీసు ఎన్‌కౌంటర్ ఘటనల్లో హత్యకు గురైన నేరస్తులకు సంబంధించిన వివరాలు, దర్యాప్తు ఫలితాలు అన్నింటినీ సేకరించాం, ప్రతి నెలా పోలీసు ప్రధాన కార్యాలయంలో వాటిని పరిశీలిస్తాం. ప్రభుత్వంపై వచ్చే ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి, అసమర్థనీయమైనవి." అని యుపి స్పెషల్ టాస్క్ ఫోర్స్ అదనపు డైరెక్టర్ జనరల్ రాష్ట్ర ప్రభుత్వం తరపున తెలియజేశారు. గ్యాంగ్‌స్టర్ నుంచి రాజకీయ నేతగా మారిన అతిక్ అహ్మద్ ఎన్‌కౌంటర్‌కు సంబంధించి ఆయన సోదరి ఆయేషా నూరీ దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రభుత్వం ఈ నివేదికను అందజేసింది. ఏప్రిల్‌లో రోజుల వ్యవధిలో తన సోదరులిద్దరి, మేనల్లుడి హత్యకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర పోలీసులే కారణమని ఆమె ఆరోపించారు. ఈ ఆరోపణలపై స్పందించాల్సిందిగా సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

మహిళా ఎంఎల్‌ఎతో బిజెపి ఎంపి అసభ్య ప్రవర్తన!

- సీటు మార్చుకున్న మహిళా నేత

అలీఘర్ : బిజెపి ఎంపి సతీష్ గౌతమ్ అసభ్య ప్రవర్తనకు సంబంధించిన వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్‌లో కోల్ ఏరియాలో నిర్వహించిన కార్యక్రమంలో తనతో పాటు వేదికపై వున్న మహిళా ఎంఎల్‌ఎ భుజాలపై తన చేతులు వేస్తూ గౌతమ్ కెమెరా కంటికి చిక్కారు. ఆ మహిళా ఎంఎల్‌ఎ చాలా అసౌకర్యానికి గురయ్యారు. ఆమె వెంటనే తన సీటును మార్చుకుని వేదికపై వేరే చోట కూర్చున్నారు. ఈ నెల 25న ఈ ఘటన చోటు చేసుకుంది. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా శ్రీరామ్ బాంక్వెట్ హాల్‌లో కోల్ ఎంఎల్‌ఎ అనీల్ పరాశర్ ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆ సందర్భంగా ఈ ఘటన జరిగింది. ఆ సమయంలో మంత్రులు, మాజీ మేయర్, ఇతర ప్రముఖులు పలువురు వేదికపై వున్నారు. బిజెపి ఎంఎల్‌ఎ బరౌలి థాకూర్ జైవీర్ సింగ్ ఈ విషయాన్నంతా పరిశీలించారు. ఈ వీడియో వైరల్ కాగానే, పలువురు బిజెపి నేతను తీవ్రంగా విమర్శించారు. ఇది బిజెపి అసలైన సంస్కృతి అని కాంగ్రెస్ పార్టీ జాతీయ మీడియా ప్యానలిస్ట్ సురేంద్ర రాజ్‌పుత్ వ్యాఖ్యానించారు. కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కూడా ఈ చర్యను తీవ్రంగా ఖండించింది. ఎంపి సతీష్ గౌతమ్ చర్యను ఆ మహిళా ఎంఎల్‌ఎ తీవ్రంగా వ్యతిరేకించారని పేర్కొంది.

భారత దౌత్యవేత్తకు నో ఎంట్రీ

- లండన్‌లోని గురుద్వారా వద్ద అడ్డుకున్న రాడికల్ సిక్కులు

న్యూఢిల్లీ : బ్రిటన్‌లో భారత్ హై కమిషనర్ విక్రమ్ దొరైస్వామిని శుక్రవారం స్కాట్లండ్‌లోని గురుద్వారాలో ప్రవేశించనీయకుండా రాడికల్ సిక్కు గ్రూపులు అడ్డుకున్నాయి. గ్లాస్గో గురుద్వారాకి చెందిన కమిటీతో దొరైస్వామి సమావేశం ఉన్నట్లు తమకు తెలిసిందని ఖలిస్తానీ అనుకూల యువకులు తెలిపారు. కొంతమంది వ్యక్తులు ఆయనను లోపలకు రానివ్వకుండా అడ్డుకున్నారని, దీంతో ఆయన వెంటనే అక్కడ నుండి వెళ్లిపోయారని మీడియా కథనాలు తెలిపాయి. ఇక నుంచి ఏ గురుద్వారాలోనూ భారత అధికారులెవరినీ స్వాగతించేది లేదన్నారు. హై కమిషనర్‌కు విందు కోసం టేబుల్స్ సిద్ధం చేసి వుంచారు. సిక్కు యూత్ యుకె పేరుతో ఇన్‌స్టాగ్రామ్ పేజిలో వుంచిన వీడియోలో కనిపిస్తోంది. హై కమిషనర్‌కు ఆహ్వానాన్ని పంపడంపై గురుద్వారా కమిటీ సభ్యుడొకరు ఘర్షణ పడడంతో సమస్య తలెత్తింది. 'కెనడాలో ఏం జరుగుతోందో మాకు తెలుసు, భారత్ వైఖరిని బహిరంగంగా ఖండిస్తూ, భారత దౌత్యవేత్తలను కెనడా ప్రధాని బహిష్కరించడం మాకు చెంపపెట్టు వంటిది. వీసా దరఖాస్తుల పేరుతో అధికార హోదాలో ఎవరు గురుద్వారాకు వచ్చినా ఇదే జరుగుతుందని' రాడికల్ సిక్కు గ్రూపునకు చెందిన ఒకరు తెలిపారు.

విక్రమ్ దొరైస్వామి

దౌత్యవేత్తలకు భద్రత కల్పించండి

ప్రస్తుతం లండన్ పర్యటనలో వున్న దొరైస్వామికి అదనంగా భద్రత కల్పించాల్సిందిగా బ్రిటన్ అధికారులను భారత్ కోరింది. కెనడాతో ఉన్న వివాదం ప్రభావం బ్రిటన్‌తో సంబంధాలపై చూపుతుందని ఆయన అన్నారు. బ్రిటన్‌లోని ఇతర గురుద్వారాలను హై కమిషనర్ సందర్శించారని, అక్కడ ఎలాంటి సమస్యల తలెత్తలేదని చెప్పారు. తాజా ఘటన ప్రచారం కోసం చేసినట్లు కనిపిస్తోందని, ఘర్షణను నివారించడం కోసం హైకమిషనర్ అక్కడ నుండి వెళ్లిపోయారని తెలిపారు.

సిఫర్ కేసులో ఇమ్రాన్ దోషి

- పాకిస్తాన్ ఫెడరల్ దర్యాప్తు సంస్థ వెల్లడి

ఇస్లామాబాద్ : ప్రభుత్వ రహస్యాలను లీక్ చేయడానికి సంబంధించిన సిఫర్ కేసులో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, మాజీ విదేశాంగ మంత్రి షా మహ్మద్ ఖురేషిలను దోషులుగా పాకిస్తాన్ ఫెడరల్ దర్యాప్తు సంస్థ (ఎఫ్ఐఎ) శనివారం ప్రకటించింది. తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ) పార్టీ చైర్మన్ అయిన ఇమ్రాన్ ఖాన్, ఆయన డిప్యూటీ ఖురేషిపై ఎఫ్ఐఎ ప్రత్యేక కోర్టుకు చార్జిషీట్‌ను అందజేసింది. ఇరువురు ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌పై జైల్లో వున్నారు. గత నెల్లో ఖాన్‌ను అరెస్టు చేశారు. తక్షణమే పిటిఐ నేతలను విచారించి, వారికి చట్ట ప్రకారం శిక్ష విధించాల్సిందిగా ఎఫ్ఐఎ కోర్టును కోరింది. ఈ కేసులో పిటిఐ మాజీ ప్రధాన కార్యదర్శి అసద్ ఉమర్ పేరును ఎఫ్ఐఎ ప్రస్తావించలేదు. ఇమ్రాన్‌ఖాన్‌కు వ్యతిరేకంగా బలమైన సాక్షిగా మాజీ ప్రిన్సిపల్ కార్యదర్శి ఆజం ఖాన్‌ను పేర్కొన్నారని జియో టివి తెలిపింది. గతేడాది మార్చి 27న ఇమ్రాన్ ఖాన్, ఖురేషి ప్రసంగాల ప్రతిని ఎఫ్ఐఎ చార్జిషీట్‌తో జత చేసింది. మొత్తంగా 28మంది సాక్షుల పేర్లను అది సేకరించింది.

మేఘాలలో ప్లాస్టిక్ కణాలు

- ధ్రువీకరించిన జపాన్ పరిశోధకులు

టోక్యో : మేఘాలలో మైక్రోప్లాస్టిక్‌లు ఉన్నట్లు నిర్ధారించారు . ఈ అధ్యయనాన్ని ఎన్విరాన్‌మెంటల్ కెమిస్ట్రీ లెటర్స్ జర్నల్ తాజాగా ప్రచురించింది. ఇవి వాతావరణాన్ని ఎలా ప్రభావితం చేస్తాయనేది ఇంకా నిర్ధారణ కాలేదు. మైక్రోప్లాస్టిక్‌లు, పారిశ్రామిక మురుగునీరు, సింథటిక్ కార్ టైర్లు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు, ఇతర వనరుల నుండి వచ్చే ఐదు మిల్లీమీటర్ల కంటే తక్కువ పరిమాణంలో ఉండే ప్లాస్టిక్ కణాలను తాము కనుగొన్నట్లు వాసేడా యూనివర్సిటీలోని హిరోషి ఒకోచి సారథ్యంలోని పరిశోధకుల బృందం తెలిపింది. ఈ అధ్యయనంలో పొగమంచు నుండి నీటిని సేకరించింది. క్లౌడ్‌లోని మైక్రోప్లాస్టిక్‌లలో 7.1 నుండి 94.6 మైక్రోమీటర్ల పరిమాణంలో ఉన్న తొమ్మిది రకాల పాలిమర్‌లు , ఒక రకమైన రబ్బరును బృందం కనుగొంది.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
Union Bank of India A Government of India Undertaking
అస్సెట్ రికవరి శాఖ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్.అప్పారావు వీధి, విజయవాడ-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీస్) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)
చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (యాక్ట్ 54 ఆఫ్ 2002 ప్రకారం) వారి నుండి
దిగువ వారికి
శ్రీ కొల్లూరు రమేష్, తండ్రి: కోటేశ్వరరావు, డి.నెం.59-6-16, ఫ్లాట్ నెం.102, గ్రౌండ్ ఫ్లోర్, కంచుకోట అపార్ట్‌మెంట్స్, విజయవాడ - 520008.

విషయం: SARFAESI Act (Act 54 of 2002) క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు తనఖా పెట్టిన మీకు చెందిన పైన వివరించిన ఆస్తి బకాయి మొత్తము రాబట్టుటకు అమ్మకం జరుగుతుంది.
పై బ్యాంకు వారి ద్వారా 13(2) విభాగం క్రింద డిమాండ్ నోటీసు పంపినప్పటికీ మీరు బ్యాంకుకి చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనారు.
పై చట్ట పరిధిలో సంక్రమించిన అధికారాలతో, పై ఆస్తిని స్వాధీనపరచుకోవడమైనది. ఆస్తిని స్వాధీనం చేసుకొన్నప్పటికీ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరి శాఖ కు మీరు బకాయి పడిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 30 దినముల తర్వాత పై ఆస్తులను బహిరంగ ఇ-వేలం ద్వారా రిజర్వు ధర కు గాని అంతకంటే ఎక్కువకు గాని విక్రయించబడును.
వేలం తేది, సమయం మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరములు అమ్మకం ప్రకటన ద్వారా విడిగా జారీచేయబడును మరియు అత్యధిక ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తిని విక్రయించబడును. ప్రైవేట్ అమ్మకం లేదా కొటేషన్ పొందడం ద్వారా ఎవరైనా వ్యక్తులకు ఆస్తిని విక్రయించే ప్రతిపాదన మీకు ఏదైనా ఉన్నచో, ఆ విషయమును లెటర్ / ప్రకటన స్వీకరించిన తేది నుండి 07 దినములలోగా మాకు తెలియపరచవలెను. మీరు అట్లు తెలియపరచినచో మీకు అటువంటి ప్రతిపాదన ఏది లేదని భావించి, పైన సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా సదరు ఆస్థిని విక్రయించుటకు సిద్ధపడి తదుపరి చర్యలు తీసుకోబడును. ఇంకనూ మీరు చెల్లించవలసిన బకాయి మొత్తంతో పాటు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతరత్రా వ్యయములు పైన తెలిపిన డిమాండు నోటీసు తేదిలలో సూచించబడినవి. అమ్మకం కొరకు నిర్ధారించిన తేదీ లోగా చెల్లించనిచో, ఇందు షెడ్యూలులో తెలిపిన ఆస్థిపై అమ్మకమునకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోబడవని ఇందుమూలముగా మీకు సూచించడమైనది. (సెక్షన్ 13 (8) చట్టం ప్రకారం విడిపించుకునే హక్కు కలదు).

స్థిరాస్తి వివరములు: ఆస్తి-1: ఐటెం.నెం.1: కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రరీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పటమట, కంచు కోట వారి వీధి, ఆర్.యస్.నెం.9/2, డోర్.నెం.59-6-16లో 1014.50 చ.గ.లలో గల ఆస్తి శ్రీ కొల్లూరు రమేష్ గారికి చెందినది ఈ దిగువ హద్దులలో: తూర్పు: చలసాని వజ్రమ్మ గారి ఆస్తి, దక్షిణం: మున్సిపల్ రోడ్, పడమర: శ్రీ అశోక్ గారి ఆస్తి, ఉత్తరం: మాతవరపు వెంకటేశ్వరరావు గారి ఆస్తి. పై సరిహద్దులలో మొత్తం 1014.5 చ.గ.లలో 48 చ.గ.ల అవిభాజ్యపు మరియు అనిశ్చితపు వాటా గల స్థలం అన్ని సులభ హక్కులతో. ఐటెం.నెం.2: పైన వివరించిన ఐటెం.నెం.1లో కంచుకోట (యన్.కె హైట్స్) పేరుతో నిర్మించిన అపార్ట్‌మెంట్ (గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.102 (ఫ్లాట్ నెం.102 హద్దులు) ఈ దిగువ హద్దులలో తూర్పు: కారిడార్, దక్షిణం: ఓపెన్ టూ స్కై, పడమర: ఓపెన్ టూ స్కై, ఉత్తరం: ఓపెన్ టూ స్కై. పై సరిహద్దులలో 1875 చ.అ.ల ప్లింత్ ఏరియా, 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా, కామన్ ఏరియా మరియు అన్ని సౌకర్యాలతో కలదు.
రిజర్వు ధర : రూ. 85,00,000/- (అక్షరాల యనభై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటీసు తేది: 02-07-2018, స్వాధీనత నోటీసు తేది: 19-09-2019.
తేది : 22-09-2023
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నెతన్యాహు న్యాయ సంస్కరణలపై విచారణ

జెరూసలెం: అవినీతి కేసుల్లో పీకల్లోతున కూరుకుపోయిన ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును తొలగింపు ప్రక్రియను కష్టతరం చేసే న్యాయ చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై ఆ దేశ అత్యున్నత న్యాయస్థానం శనివారం విచారణ ప్రారంభించింది. దేశంలోని న్యాయ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ఉద్దేశించిన చట్టాన్ని సవాల్ చేస్తూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి.నెతన్యాహు పాలక సంకీర్ణం మార్చిలో పార్లమెంటు ద్వారా ఒక సవరణను తీసుకొచ్చింది. ఈ సవరణ ప్రకారం, ఒక నాయకుడి ఫిట్‌నెస్‌ను నిర్ణయించే అధికారం ప్రధానమంత్రి లేదా ప్రభుత్వానికి మాత్రమే ఉంటుంది.ప్రధానమంత్రి పదవికి అర్హుడని ప్రకటించే అధికారాన్ని చారిత్రాత్మకంగా కలిగి ఉన్న అటార్నీ జనరల్‌కు ఆ అధికారం లేకుండా చేస్తుందని నిపుణులు అంటున్నారు. గాజా స్ట్రిప్‌లో ప్రధాన క్రాసింగ్‌ను తిరిగి తెరవాలని ఇజ్రాయెల్ గురువారం నిర్ణయించడంతో వేలాది మంది పాలస్తీనా కార్మికులు దేశంలోకి ప్రవేశించడానికి వీలేర్పడింది.

రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బొప్పరాజు, కృష్ణమూర్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఐదోసారి బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా చేబ్రోలు కృష్ణమూర్తి రెండోసారి ఎన్నికయ్యారు. శనివారం విజయవాడ రెవెన్యూ భవన్లో అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఉదయం 10 గంటల నుండి ఎన్నికల ప్రక్రియ మొదలైంది. నామినేషన్ల ప్రక్రియ అనంతరం ఎన్నికల అధికారి పివి కృష్ణారావు 30 మంది సభ్యులతో కూడిన నూతన కమిటీ ఫలితాలు వెల్లడించారు. 2023-26 వరకు కొత్త కార్యవర్గం పనిచేస్తుంది. రాష్ట్ర అధ్యక్షులుగా బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా చేబ్రోలు కృష్ణమూర్తి, రాష్ట్ర సహాధ్యక్షులుగా పితాని త్రినాథరావు, కోశాధికారిగా చెవుల నరసింహారావు, ఉపాధ్యక్షులుగా ఎన్ శ్రీనివాస్‌జీవన్, చంద్రశేఖర్, శ్రీరామ్మూర్తి, వేణుగోపాలరావు, పెంచల్‌రెడ్డి, అమర్‌నాథ్, జాహ్నవి సాంస్కృతిక కార్యదర్శులుగా రాజేంద్రవర్మ, రోహిణిదేవి, కార్యదర్శులుగా దివ్య దుర్గాదేవి, విజయ్ శేఖర్, బంగారురాజు, అనురాధ, శ్రీనివాస్, సోమశేఖర్, అశోక్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా వెంకటరాజు, రవి విక్రమ్, రామాంజనేయులు, నారాయణరాజు, శ్రీనివాస్, జీవన్ రాణి, కిశోర్, షేక్ షలీమాలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ప్రత్యేక అతిథిగా రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఐఎఎస్‌లు ఢిల్లీరావు, యమ్ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు 17వ రెవెన్యూ కౌన్సిల్ సమావేశం

17వ రాష్ట్ర రెవెన్యూ కౌన్సిల్ సమావేశం ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. కరోనా తీవ్రత దృష్ట్యా ఆరేళ్ల విరామం తరువాత ఈ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలోనే నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం ఉంటుందని తెలిపారు.

మీకోసం
వేపుడు కూరలు చేసేటప్పుడు నూనెలో చిటికెడు ఉప్పు వేస్తే నూనె ఎక్కువగా పీల్చదు.

జీవన సౌరభం
అక్షర రూపం దాల్చిన ఒక సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక

ఈ బుడతడు... భలే ఘటికుడు !



చిన్న పిల్లల మాటలు ముద్దు ముద్దుగా ఉంటాయి. అలాంటి అమాయకపు మాటల ప్రాయంలోనే అద్భుత ప్రతిభ కనబరిస్తే ఔరా అంటాం. కృష్ణా జిల్లా గన్నవరం మండలం సావరగూడేనికి చెందిన వికాస్ .. చిన్న వయసులో విశేష ప్రతిభ చూపిస్తున్నాడు. వివిధ దేశాలు –రాజధానుల పేర్లు, వాటి జాతీయ జెండాలు; శాస్త్రవేత్తలు, రాజకీయ, జాతీయ నాయకుల పేర్లు, శరీరభాగాలు.. శరవేగంగా చెప్పటమే కాదు; వివిధ సామాజిక అంశాల మీదా మట్లాడుతూ అందరికీ ఆకట్టుకుంటున్నాడు.

లంకా వెంకట గంగాధరరావు, మైథిలి దంపతుల కుమారుడు వికాస్. గంగాధరరావు కళాశాలలు, పాఠశాలల్లో మోటివేషన్ క్లాసులు బోధిస్తుంటారు. మైథిలి గృహిణి. వెదురు పావులూరు సెయింట్ జోసఫ్ పాఠశాలలో వికాస్ మూడో తరగతి చదువుతున్నాడు. ఏ విషయం చెప్పినా, విన్నా అర్థం చేసుకుని ఇట్టే గ్రహించే శక్తి వికాస్‌లో ఉందన్న విషయాన్ని గుర్తించిన తల్లిదండ్రులు ఒకటో తరగతి నుంచే పర్యావరణం, దేశాలు, శాస్త్రవేత్తలు, రాజధానులు, పండ్లు, జంతువులు, శరీరంలో అవయవాల పేర్లు ... ఇలా అనేక విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. వికాస్‌లోని సునిశిత పరిశీలనా జ్ఞానాన్ని, ఏక సంధాగ్రాహి లక్షణాలు, పట్టుదల, ప్రశ్నించే తత్వాన్ని తెలుసుకున్న తల్లిదండ్రులు ఇల్లే వేదికగా నిత్యం ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు.

వేదిక ఏదైనా ...

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ప్రభుత్వాల రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖలు, ఎపి పర్యాటకాభివృద్ధి సంస్థ, తెలంగాణా అసోసియేషన్ ఆఫ్ సౌతాఫ్రికా వారి సహకారంతో జయహో భారతీయం పేరుతో జరిగిన వేడుకల్లో వికాస్‌కు బాలరత్న పురస్కారాన్ని అందజేశారు. 2021, ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ రామ్మోహన రాయ్ గ్రంథాలయం వారు నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో 'మాతృభాష తెలుగు ప్రాముఖ్యత–కనుమరుగౌతున్న ప్రాంతీయ భాషల ఔన్నత్యం' గురించి వికాస్ వివరించాడు. ఒకటో తరగతిలోనే పదో తరగతి విద్యార్థులతో పోటీపడి రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి సాధించాడు. సిప్ అబాకస్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి మానసిక గణిత విశ్లేషణ పోటీలో (లెవల్ 4ఎ)లో రన్నర్‌గా నిలిచాడు. బాలోత్సవ్, జనవిజ్ఞాన వేదిక పోటీల్లోనూ పాల్గొని బహుమతులు సాధించాడు. వివిధ వేదికలపై ప్రశంసలు పొందడంతో పాటు–జ్ఞాపికలు, సర్టిఫికెట్లు, మెడళ్లు, మెమొంటోలు ఎన్నో సొంతం చేసుకున్నాడు.

సామాజిక చైతన్య కార్యక్రమాల్లోనూ ...

నాటి కృష్ణా జిల్లా కలెక్టర్లు ఎఎండి ఇంతియాజ్, పి.రంజిత్ భాష ఇచ్చిన స్వచ్ఛ కృష్ణ పిలుపులో భాగంగా ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు, కాలుష్యాలతో కలిగే దుష్పరిణామాల గురించి వికాస్ ప్రచారం చేశాడు. ప్లాస్టిక్ రహిత సమాజానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను మూడేళ్లప్రాయంలోనే తెలుగు, ఆంగ్ల భాషల్లో వివరించాడు. సుమారు 7.45 నిముషాలపాటు ప్రసంగించి పలువురిని ఆశ్చర్యానికి గురిచేశాడు. పారిశ్రామికీకరణ, వ్యవసాయం, స్వాతంత్ర్యం, గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యం, దేశ ప్రముఖుల సేవలు, బాలల హక్కులు, కరోనా వైరస్ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అలవోకగా మాట్లాడతాడు. తల్లి మైథిలి పర్యవేక్షణలో సామాజిక అంశాలపై వీడియోలు చేస్తూ, యూ ట్యూబ్ ద్వారా లక్షలాది మంది వీక్షకులను సంపాదించుకున్నాడు. రూబిక్ క్యూబ్స్‌ని సాల్వ్ చేయటం, స్కేటింగ్ వంటి వాటిలోనూ వికాస్‌కు పరిజ్ఞానం ఉంది. ఈ చిన్నారి మరింతగా రాణిస్తూ, సామాజిక అభివృద్ధికి తోడ్పడాలని ఆశిద్దాం.

– నెక్కలపు శ్రీనివాసరావు, గన్నవరం,
ప్రజాశక్తి విలేకరి

ఏదైనా ఇట్టే పట్టేస్తాడు...

మనం ఏది చెప్పినా వికాస్ ఇట్టే పట్టేస్తాడు. అందుకే చిన్ననాటి నుంచే వివిధ విషయాలను తెలియజెప్పేవాళ్లం. టీవీల ద్వారా వినిపించటం, ల్యాప్‌టాప్‌లో స్లైడ్లు చూపించటం, ప్రపంచం, దేశాలు, రాజధానులు, టెక్నాలజీ, ల్యాబ్, శరీరంలోని అవయవాలు ఇలా ఏది చెప్పినా, చూపించినా అతడి బ్రెయిన్‌లో నిక్షిప్తం అయిపోతుంది. గతంలో చెప్పినా, విన్నా, చూసినా ఆయా అంశాలపై అలవోకగా చెప్పేస్తాడు.

– మైథిలి, వికాస్ తల్లి.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సంకల్పం ఉంటే సాధించొచ్చు

'పటిష్టమైన పునాది.. క్రమశిక్షణ... ఆత్మవిశ్వాసం.. ఏదైనా సాధించగలననే నమ్మకం మనపై మనకు ఉంటే ఎంతటి లక్ష్యాన్నైనా సాధించొచ్చు. విజయానికి కఠోర శ్రమ కావాలి. నిరంతరం ఓ ప్రణాళికతో నిబద్ధతతో కూడిన కృషితో ముందుకు సాగాలి. అప్పడే ఏదైనా సాధించుకోగలం' అంటున్నారు గణేశ్న భాను శ్రీలక్ష్మీ అన్నపూర్ణ ప్రత్యూష. ఆమె ఏలూరు జిల్లా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో ఆమె రాష్ట్రస్థాయిలో మొదటిర్యాంకు సాధించారు. ఏలూరు జిల్లాలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. సంకల్పం, ఏకాగ్రతతో ప్రయత్నిస్తే విజయం సాధించటం ఏమాత్రం కష్టంకాదని ఆమె నిరూపించారు.

పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ళ మండలం సీసలి గ్రామానికి చెందిన గణేశ్న భాను శ్రీలక్ష్మీ అన్నపూర్ణ ప్రత్యూష గ్రూప్–1 పరీక్షలను తొలిసారి రాశారు. మొదటి ప్రయత్నంలో తొలి ర్యాంకు సాధించారు. ఆమె తండ్రి గణేశ్న వెంకట రామాంజనేయులు ఉపాధ్యాయుడుగా పనిచేసి, ప్రస్తుతం భీమవరం డిఇఒ కార్యాలయంలో ఎపిఒగా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి ఉష గృహిణి. వీరికి ప్రత్యూష ఒక్కరే సంతానం. చిన్ననాటి నుంచి చదువులో చురుగ్గా రాణించేది. ఆమె ఇంటర్‌లోనూ రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు. ఢిల్లీలో పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్‌లో డిగ్రీ చేశారు.

చిన్నప్పటి నుంచి ప్రథమశ్రేణిలోనే...

భీమవరంలో విశ్వకవి ఇంగ్లీష్ మీడియం స్కూలులో ఎల్‌కెజి నుంచి 8వ తరగతి వరకూ ప్రత్యూష చదువు కొనసాగింది. తరువాత చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 9, 10 తరగతులు చదివారు. చదువుతోపాటు ప్రతిభా పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మొదటిస్థానంలో నిలిచేవారు. భీమవరంలో శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తిచేశారు. ఢిల్లీలో లేడీ శ్రీరామ్ కాలేజీలో డిగ్రీ బిఎ (పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్) విద్యను అభ్యసించారు. అనంతరం ఎపిపిఎస్‌సి గ్రూప్–1 పరీక్షలకు ప్రిపేర్ అయ్యారు. తొలిప్రయత్నంలోనే విజయకేతనం ఎగురవేశారు. సివిల్స్ మెయిన్స్‌కు కూడా ఆమె సిద్ధమవుతున్నారు.

పులకరించిన సీసలి గ్రామం

గణేశ్న భాను శ్రీలక్ష్మీ అన్నపూర్ణ ప్రత్యూష గ్రూప్–1 పరీక్షల్లో తొలి ర్యాంకు సాధించి ఏలూరు జిల్లా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులై స్వగ్రామమైన సీసలి విచ్చేసినప్పుడు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామమంతా కదిలింది. పిల్లలు, పెద్దలూ అందరూ సాదరంగా జేజేలు పలికారు. సీసలి సాయిబాబా ఆలయ చైర్ పర్సన్ తోరం అనంతలక్ష్మి సత్యవతి దేవి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆమె ఇంటికి ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన ప్రముఖులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చిన ఘనంగా సత్కరించారు. అమ్మాయిల్లో ఆణిముత్యంగా, భావితరాలకు మార్గదర్శిగా నిలిచారని అభినందించారు. ఆ పదవికి వన్నె తేవడంతో పాటు, ప్రజల ఆకాంక్షలు, సమస్యల పరిష్కారానికి మార్గదర్శిగా నిలవాలని కోరారు.

– గొట్టేటి శ్రీనివాసులు
ప్రజాశక్తి కాళ్ళమండల విలేకరి,
9397139966

నన్ను కలెక్టర్‌గా చూడాలనేది నాన్న సంకల్పం

'నన్ను కలెక్టర్‌గా చూడాలన్నది నా తండ్రి కల. ఇంజినీరింగ్ వంటి కోర్సులకు బదులుగా ఢిల్లీకి పంపి బిఎలో చేర్పించారు. డిగ్రీ పూర్తవ్వగానే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా ప్రోత్సహించారు. ఢిల్లీలో నాతో పాటు మా అమ్మ ఉష ఉండేది. నా తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ విజయం సాధించాను. ఏడాది పాటు ఢిల్లీలో ఉండి ఎపిపిఎస్‌సి గ్రూప్–1 పరీక్షలకు సిద్ధమయ్యాను. ప్రిలిమ్స్ పరీక్ష యుపిఎస్‌సి స్థాయిలో ఇవ్వడంతో సులువైంది. మెయిన్స్ మాత్రం ప్రత్యేకంగా సిద్ధమయ్యా.

మెయిన్స్ ఫలితాలు తర్వాత నమూనా ముఖాముఖికి హాజరై తర్ఫీదు తీసుకున్నాను. ముఖాముఖిలో నా అభిప్రాయాల ఆధారంగానే ఎక్కువ ప్రశ్నలు అడిగారు. గ్రూప్–1లో ర్యాంకు సాధించాలంటే కొన్నాళ్లు మన ఆనందాలకు దూరంగా ఉండాలి. 100 శాతం మనం అనుకున్న లక్ష్యం వైపే మన చూపు ఉండాలి. అవసరమైన పుస్తకాలు, న్యూస్ పేపర్లలో వచ్చే ఆర్టికల్స్‌ను చదువుతూ ఉండాలి. వీలైనన్ని సార్లు ప్రతి సబ్జెక్టును రివిజన్ చేసుకోవాలి. బట్టీ పట్టి ర్యాంకు సాధిస్తామంటే అది సాధ్యమయ్యే పనికాదు. లక్ష్య సాధనకు పటిష్టమైన పునాదే ఎంతో కీలకం.

–గణేశ్న భాను శ్రీలక్ష్మీ అన్నపూర్ణ ప్రత్యూష
డిప్యూటీ ట్రైనీ కలెక్టర్, ఏలూరు జిల్లా.

అనుకున్న లక్ష్యం సాధించింది

ప్రత్యూష పాఠశాల దశ నుంచే పెద్దయ్యాక జిల్లా కలెక్టర్‌ను అవుతా అని చెప్పేది. గ్రూప్–1 పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో తొలి ర్యాంకు సాధించడం గర్వించదగ్గ విషయం. ఉపాధ్యాయుడి కూతురు డిప్యూటీ కలెక్టర్ కావడం చాలా ఆనందంగా ఉంది. ప్రజలకు సేవ చేసే అవకాశం తనకు దక్కింది. భవిష్యత్తులో ఐఎఎస్ సాధించి, ప్రజలకు సేవ చేస్తుందనే నమ్మకం నాకుంది.

– గణేశ్న వెంకట రామాంజనేయులు,
ప్రత్యూష తండ్రి

'జవాన్' ఖాతాలో మరో రికార్డు

షారుక్‌ఖాన్ నటించిన 'జవాన్' సినిమా తాజాగా మరో రికార్డు సాధించింది. సెప్టెంబర్ 7న విడుదలైన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.1043 కోట్లకు పైగా వసూలు చేసింది. హిందీలో రూ.584 కోట్ల రాబట్టింది. దీంతో ఇప్పటివరకు హిందీ చలన చిత్ర చరిత్రలోనే అత్యధిక వసూళ్ల సాధించిన సినిమాగా రికార్డు సృష్టించింది. మొన్నటి వరకు 'గదర్–2' పేరిట ఈ రికార్డు ఉంది. ఈ విషయాన్ని తెలుపుతూ 'జవాన్' నిర్మాణ సంస్థ పోస్టర్‌ను విడుదల చేసింది.

5 నుంచి ఓటీటీలో ...

అనుష్క శెట్టి, నవీన్ పొలిశెట్టి నటించిన 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రం ఓటీటీలోకి రానుంది. నెట్ ఫ్లిక్స్‌లో ఈ చిత్రం అక్టోబర్ 5 నుంచి స్ట్రీమింగ్‌కి అందుబాటులోకి రానున్నట్టుగా ప్రకటించారు. మహేష్ బాబు దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాని యూవీ క్రియేషన్స్ నిర్మాణం వహించారు.

'కన్నప్ప'లో మోహన్‌లాల్!

మంచు విష్ణు హీరోగా బాలీవుడ్ దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ తెరకెక్కిస్తున్న 'కన్నప్ప' చిత్రంలో మలయాళ నటుడు మోహన్‌లాల్ నటిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాలో ప్రభాస్ మహా శివుడిగా, నయనతార పార్వతిగా నటిస్తున్నట్టుగా ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాకు సంబంధించి మంచు విష్ణు సోషల్ మీడియా ద్వారా ఓ వీడియో షేర్ చేశారు. అందులో సినిమా కోసం ఉపయోగించే సెట్ ప్రాపర్టీస్ తయారీని చూపించారు. మొత్తం 800 మంది సెట్ తయారీ బృందం 5 నెలలు కష్టపడి ఈ ఆర్ట్ వర్క్ పూర్తి చేశారని, 8 కంటెయినర్ల సరిపడా సెట్ ప్రాపర్టీని న్యూజిలాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. షూటింగ్ మొత్తం అక్కడే పూర్తి చేయనున్నట్లు తెలిపారు. మోహన్ బాబు నిర్మించబోతున్న ఈ సినిమాను అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకంపై రూ.150 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు.

షూటింగ్‌లో 'ఉస్తాద్ భగత్‌సింగ్'

పవన్ కళ్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో తీస్తున్న సినిమా 'ఉస్తాద్ భగత్‌సింగ్'. తాజాగా హరీశ్ శంకర్ సినిమా షూటింగ్ విషయాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. పవన్ కళ్యాణ్‌కు సంబంధించిన సన్నివేశాలను చిత్రీకరించినట్లు తెలిపారు. సినిమాలో అత్యంత ముఖ్యమైన భాగం పూర్తయ్యిందని, త్వరలో మరిన్ని విషయాలను తెలియజేస్తామని తెలిపారు. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. హీరోయిన్‌గా శ్రీలీల నటిస్తోంది. దేవీశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

'చిన్నా' సినిమాకు ఎంతో నష్టం : సిద్ధార్థ్



కర్ణాటకలో ఇటీవల తనకెదురైన చేదు అనుభవంపై హీరో సిద్ధార్థ్ స్పందించారు. తన సినిమా ప్రెస్‌మీట్‌ను నిరసనకారులు అడ్డుకోవడంతో ఎంతో నిరాశపడినట్లు తెలిపారు. తన సినిమాకూ, అక్కడ జరుగుతున్న జల వివాదానికి ఎలాంటి సంబంధం లేదని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల చిత్రానికి భారీ నష్టం కలిగిందని పేర్కొన్నారు. "విడుదలకు ముందే నిర్మాతగా ఈ చిత్రాన్ని చాలా మందికి చూపించాలని అనుకున్నాను. చెన్నైలో కొంతమందికి చూపించాను. బెంగుళూరులో మీడియాకూ చూపించాలని ప్లాన్ చేశా. విడుదలకు ముందే 2000 మంది విద్యార్థులకు చూపించాలనుకున్నా. కానీ, బంద్ కారణంగా మేం అన్నింటినీ రద్దు చేశాం. దీనివల్ల మాకు భారీ నష్టం వాటిల్లింది' అని ఆవేదన వ్యక్తం చేశారు.

'మామా మశ్చీంద్ర' సర్‌ప్రైజ్ చేస్తుంది

'ఇందులో నా పాత్ర పేరు వైరల్ విశాలాక్షి. చాలా హైపర్‌గా వుంటుంది. చాలా మలుపులు, ఎంటర్ టైనర్‌మెంట్ వున్న కథ ఇది. కామెడీ, ఎమోషన్స్, ఫన్.. అన్నీ ప్రేక్షకులు కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. ఇందులో ప్రతి పాత్రకు ఒక ప్రాముఖ్యత వుంటుంది. సినిమాలో ప్రతి పది నిమిషాలకు ఒక సర్ ప్రైజ్ ఎలిమెంట్ వుంటుంది. సుధీర్ బాబు ఇందులో చాలా కొత్తగా కనిపిస్తారు. హర్షవర్ధన్ ఈ కథని చాలా క్లారిటీగా అద్భుతంగా తీశారు' అంటూ 'మామా మశ్చీంద్ర' చిత్ర విశేషాలు చెప్పారు హీరోయిన్ ఈషా రెబ్బా. సుధీర్ బాబు, యాక్టర్ –ఫిల్మ్ మేకర్ హర్షవర్ధన్ దర్శకత్వంలో చేస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పిపై నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు నిర్మించారు. తెలుగు, హిందీ భాషల్లో రూపొందిన ఈ చిత్రాన్ని అక్టోబర్ 6న సినిమా విడుదల చేస్తున్నారు.

స్క్వాష్‌లో పసిడి

- హోరాహోరీ ఫైనల్లో పాకిస్తాన్‌పై గెలుపు
- ఏడోరోజు టెన్నిస్, షూటింగ్, అథ్లెటిక్స్‌లో పతకాలు
- 4వ స్థానంలోనే భారత్

స్క్వాష్‌లో స్వర్ణ పతకం సాధించిన భారత బృందం

టెన్నిస్ మిక్స్‌డ్ విభాగంలో బంగారు పతకం సాధించిన రుతుజా, బొప్పన్న

హాంగ్జౌ: ఆసియా క్రీడల్లో ఏడోరోజు భారత్‌కు మరో రెండు బంగారు పతకాలు దక్కాయి. పురుషుల స్క్వాష్ టీమ్ విభాగం, టెన్నిస్ మిక్స్‌డ్ విభాగాల్లో భారత్‌కు పసిడి లభించాయి. అలాగే 10మీ. పిస్టల్ మిక్స్‌డ్‌లో భారత్‌కు మరో రజత పతకంతోపాటు 10వేల మీటర్ల పరుగులో రెండు పతకాలు దక్కాయి. దీంతో 7వ రోజు పోటీలు ముగిసే సరికి భారత్ మొత్తం 38 పతకాలతో నాల్గో స్థానంలో కొనసాగుతోంది. ఇందులో 10బంగారు, 14రజత, మరో 14 కాంస్య పతకాలు ఉన్నాయి.

స్క్వాష్‌లో అదరగొట్టిన అభయ్...

శనివారం త్కంఠభరితంగా జరిగిన స్క్వాష్ ఫైనల్లో భారత్ 2–1తేడాతో పాకిస్తాన్‌ను చిత్తుచేసింది. మహేశ్, సౌరవ్ గోషల్, అభయ్ సింగ్‌లతో కూడిన భారత జట్టు నసీర్ ఇక్బాల్, మహ్మద్ ఆసిమ్, నూర్ జమాన్‌లతో కూడిన పాకిస్తాన్ జట్టుపై సంచలన విజయం సాధించింది. తొలి గేమ్‌లో మహేశ్ 8–11, 3–11, 2–11తో ఇక్బాల్ చేతిలో ఓడాడు. రెండో గేమ్‌లో సౌరవ్ ఘోషల్ 11–5, 11–1, 11–3తో మహ్మద్ ఆసీమ్‌పై గెలిచి 1–1తో స్కోర్‌ను సమం చేశాడు. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో అభయ్ 11–7, 9–11, 7–11, 11–9, 12–10తో నూర్ జమాన్‌పై సంచలన విజయం సాధించాడు. ముఖ్యంగా ఐదో సెట్‌లో 8–10పాయింట్లతో ఓటమి కోరల్లో నిలిచిన అభయ్.. వరుసగా నాలుగు పాయింట్లు సాధించి భారత జట్టు స్వర్ణ పతకం సాధించడంలో కీలకపాత్ర పోషించాడు.

టెన్నిస్‌లో బొప్పన్న జోడికి కూడా..

టెన్నిస్ మిక్స్‌డ్ డబుల్స్‌లో బొప్పన్న జోడికి బంగారు పతకాన్ని ముద్దాడింది. బొపన్న, రుతుజా భోస్లే జోడీ 2–6, 6–3, 10–4తేడాతో తైపికి చెందిన సుంత్ హౌ హువాంగ్, ఇన్ షౌ లియాంగ్ జంటపై గెలుపొందారు. రెండవ సెట్‌లో 27ఏళ్ల భోస్లే విరోచిత ఆటను ప్రదర్శించింది. స్టన్నింగ్ రిటర్న్ షాట్స్‌తో అదరగొట్టింది. ఆసియా క్రీడల్లో బొప్పన్నకు స్వర్ణ పతకం దక్కడం ఇది రెండోసారి.

10మీ. పిస్టల్ మిక్స్‌డ్‌లో రజతం..

10మీ పిస్టల్ మిక్స్‌డ్ విభాగంలో దివ్యా టిఎస్, సరబ్‌జోత్ సింగ్ జోడి రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో భారత్ 14–16తో చైనా జోడి చేతిలో ఓడింది. షూటింగ్‌లో భారత్‌కు ఇది 19వ పతకం. ఫైనల్లో చైనా షూటర్లు జాంగ్ బోవెన్, జియాంగ్ కాంగ్జిన్‌లు బంగారు పతకాన్ని చేజిక్కించుకున్నారు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో సరబ్‌జోత్ 291పాయింట్లు, దివ్య 286 పాయింట్లతో మొత్తం 577పాయింట్లతో ఫైనల్‌కు చేరారు. సాధించారు.

పురుషుల 10వేల మీటర్ల మారథాన్‌లో భారత్‌కు రజత, కాంస్య పతకాలు దక్కాయి. కార్తీక్ కుమార్, గుల్వీర్ సింగ్ ఈ పతకాలను సాధించారు. 10వేల పరుగును కార్తీక్ కుమార్ 28నిమిషాల 15:38సెకన్లలో, గుల్వీర్ సింగ్ 28నిమిషాల 17:21సెకన్లలో గమ్యానికి చేరారు. దీంతో అథ్లెటిక్స్ లో భారత్‌కు లభించిన పతకాల సంఖ్య మూడుకు పెరిగింది. అంతకుముందు షాట్‌పుట్‌లో కిరణ్ బలియాన్ కాంస్య పతకం నెగ్గిన సంగతి తెలిసిందే.

బ్యాడ్మింటన్ పురుషుల జట్టు 3–2తో కొరియాను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. శనివారం జరిగిన సెమీస్ తొలి సింగిల్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ 18–21, 21–16, 21–19తో గెలిచాడు. డబుల్స్‌లో సాత్విక్–చిరాగ్ 13–21, 24–26తో ఓడారు. లక్ష్యసేన్ 21–7, 21–8తో గెలుపొందగా.. ధృవ్ కపిల–అర్జున్ (16–21, 11–21తో ఓడారు. నిర్ణయాత్మక ఐదో గేమ్‌లో కిదాంబి శ్రీకాంత్ 12–21, 21–16, 21–14తో కొరియా ప్లేయర్ ఛోపై నెగ్గి భారత్‌ను ఫైనల్‌కు చేర్చాడు.

భారత్ X ఇంగ్లండ్ ప్రాక్టీస్ మ్యాచ్ వర్షార్పణం

గౌహతి: ఐసిసి వన్డే ప్రపంచకప్‌కు జరుగుతున్న ప్రాక్టీస్ మ్యాచ్‌లకు వర్షం అడ్డంకిగా నిలుస్తోంది. శనివారం భారత్–ఇంగ్లండ్ జట్ల మధ్య బర్సపరాలో జరగాల్సిన ప్రాక్టీస్ మ్యాచ్ వర్షంతో రద్దయ్యింది. కనీసం టాస్ వేసేందుకు కూడా అవకాశం దక్కలేదు. 3న భారతజట్టు చివరి ప్రాక్టీస్ మ్యాచ్‌ను నెదర్లాండ్స్‌తో ఆడనుంది.





గాయపడ్డ మీరాభాయి ఛాను

భారత స్టార్ వెయిట్ లిఫ్టర్, టోక్యో ఒలింపిక్స్ రజత పతక విజేత మీరాభాయి ఛాను ఆసియా క్రీడల్లో తీవ్రంగా గాయపడింది. స్నాచ్‌లో 81 కిలోల బరువును ఎత్తిన ఛాను.. క్లీన్ అండ్ జెర్క్‌లో 118 కిలోల బరువును ఎత్తి 121 కిలోల బరువును ఎత్తే క్రమంలో తీవ్రంగా గాయపడింది. ఇందులో ఉత్తర కొరియా లిఫ్టర్ ప్రపంచ రికార్డును తిరగరాసి స్వర్ణం చేజిక్కించుకోగా.. చైనాకు రజత పతకం దక్కింది.

పతకాల పట్టిక

వ.స.	దేశం	స్వ	ర	కా	మొ
1.	చైనా	111	66	33	210
2.	జపాన్	28	38	38	104
3.	ద.కొరియా	27	29	53	109
4.	ఇండియా	10	14	14	38
5.	ఉజ్బెకిస్తాన్	10	11	16	37
6.	థాయ్‌లాండ్	8	3	14	25
7.	చైనీస్ తైపీ	7	9	9	25
8.	హాంకాంగ్	5	15	18	38
9.	ఉ.కొరియా	4	6	4	14
10.	ఇరాన్	3	11	11	25

స్వ:స్వర్ణాలు; ర:రజితం; కా:కాంస్యం మొ:మొత్తం

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68